RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 305 పేజీలు - 08 శనివారం 27 సెప్టెంబర్ 2025

## దసరా రోజున వైన్ షాపులు బంద్!

### సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న బ్యానర్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) సెప్టెంబర్ 26:** తెలుగు రాష్ట్రాల్లో దసరా వేడుకలు ఉత్సాహంగా జరగనున్నాయి. ఈసారి మద్యం ప్రియులకు నిరాశ తప్పదనిపిస్తోంది. అక్టోబర్ 2వ తేదీ దసరా పండుగ, గాంధీ జయంతి ఒకే రోజు రావడంతో ఆ రోజున మద్యం అమ్మకాలపై పూర్తిగా నిషేధం అమల్లోకి రానుంది. ఇప్పటికే వైన్ షాపుల వద్ద "దసరా రోజున షాపులు బంద్" అనే బోర్డులు కట్టివేస్తున్నారు. దీంతో మద్యం ప్రియులు ముందుగానే షాపుల వద్దకు వెళ్లి స్టాక్ సర్దుబాటు చేసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని మద్యం దుకాణాలు, బార్‌లు అక్టోబర్ 2వ తేదీ మూసివేయబడనున్నాయి.




## తెలంగాణ డిజిపిగా శివధర్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్26:** తెలంగాణ నూతన డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా ఉన్నారు శివధర్ రెడ్డి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ఇంటలిజెన్స్ చీఫ్‌గా పనిచేస్తు న్నారు. శివధర్ రెడ్డిని నియమిస్తూ ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు.



- బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జిఓ జారీ
- కమిటీ సిఫార్సులను ఆమోదించిన ప్రభుత్వం
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు
- ఉన్నతాధికారులతో ఎన్నికల సంఘం భేటీ

## రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్26:** తెలంగాణలో పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు భారీగా రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జి.ఓ నెం.9ను శుక్రవారం విడుదల చేసింది. ఈ రిజర్వేషన్ల ఆధారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. శనివారం ఉదయం ముఖ్య కార్యదర్శి, డీజీపీ, ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్, భద్రతా ఏర్పాట్లపై చర్చించనున్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బుసాని వెంకటేశ్వరరావు కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే ఆధారంగా 42% రిజర్వేషన్లు నిర్ణయించబడ్డాయి. ఆర్టికల్స్ 40, 243%ఐ, 243%తో పాటు డైరెక్టివ్ ప్రిన్సిపిల్స్ ప్రకారం ఈ రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే అసెంబ్లీలో ఈ బిల్లకు ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం అమలులోకి రాబోయే ఈ రిజర్వేషన్లతో తెలంగాణ దేశంలోనే తొలిసారి బీసీలకు పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రంగా నిలిచింది. ఈ నిర్ణయంతో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం మిగతా2లో...



## బసరత్ ఖాన్ ఇళ్లల్లో ముగిసిన ఇడి సోదాలు

### ఇడి సోదాను స్వాగతించిన బండి సంజయ్

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్26:** నగరంలో లగ్జరీ కార్ల విక్రయాల డీలర్ బసరత్ ఖాన్ ఇల్లు, కార్యాలయంతో పాటు– అతని స్నేహితుల ఇళ్లలో ఈడీ సోదాలు ముగిశాయి. దాదాపు 6 గంటలకు పైగా అధికారులు సోదాలు నిర్వహించారు. ఫెమా ఉల్లంఘన కేసులో బసరత్ ఖాన్‌ను ఇప్పటికే అహ్మదాబాద్ ఈడీ అధికారులు మిగతా2లో...

## బీహార్‌లో ఎన్నికల తాయిలం

- ఒక్కో మహిళ ఖాతాలో పదవేలు
- మహిళా రోజ్‌గార్‌కు ప్రధాని మోడీ ప్రారంభం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ/పాట్నా, సెప్టెంబర్ 26:** అసెంబ్లీ ఎన్నికలు సమిపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' ప్రారంభించడం ద్వారా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు. దిల్లీలో ఉన్న మోదీ వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఇతర మంత్రులు హాజరయ్యారు. రూ.7,500 కోట్లతో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకు వచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఈ స్కీమ్ కింద రూ.10వేలు నేరుగా అందాయి. తర్వాత వివిధ దశల్లో ఆ సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుంది. స్వయంఉపాధి కోసం మిగతా2లో...



## మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు


### ఫార్మా ఉత్పత్తులపై వందశాతం టాక్స్

### భారతీయ ఔషధ పరిశ్రమలు లక్ష్యంగా సుంకాలు

**తొలి అక్షరం/వాషింగ్టన్, సెప్టెంబర్ 26:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తూ బాంబు పేల్చారు. బ్రాండెడ్, పేటెంట్ ఉన్న ఔషధ ఉత్పత్తుల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అమెరికాలో ప్లాంట్‌లను నిర్మిస్తున్న విదేశీ ఔషధ తయారీ సంస్థలకు ఈ సుంకాలు మిగతా2లో...

## కోల్ ఇండియా కార్మికులకు లక్ష

- కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్
- ప్రీమియం లేకుండా బీమా కవరేజ్
- ఎక్స్-గ్రేషియా రూ. 25 లక్షలకు పెంపు
- కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్26:** దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కీలక పరిశ్రమల వృద్ధి వేగం పుంజుకుంది. గత కొన్ని నెలలుగా, బొగ్గు రంగం ఉత్పత్తి, సామర్థ్యంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. అంతేకాకుండా, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే బొగ్గు పరిశ్రమలోని ప్రతి సభ్యుని సంక్షేమం ప్రధాన ప్రాధాన్యతగా ఉండేలా చూసుకోవడానికి అవిశ్రాంతంగా కృషి చేసింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దార్శనిక మార్గదర్శకత్వంలో కీలక మైలురాళ్లను సాధించామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రతి కార్మికుడి సహకారాన్ని గౌరవించాలని కేంద్ర ప్రభుత్వ నిబద్ధతతో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇందుకు అనుగుణంగా, కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లోని కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ ఆమోదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ప్రతి కార్మికుడు వారి అంకితభావం, అవిశ్రాంత కృషికి బహుమతిగా రూ. 1,03,000 అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులకు బీమా కవర్ రూ. 1 కోటి వరకు గణనీయంగా పెంపు. ఇది కుటుంబాలకు బలమైన ఆర్థిక భద్రతను అందిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన పని లేదు. మొదటిసారిగా, శాశ్వత ఉద్యోగులు కాని వారికి బీమా కవర్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఇది సమగ్ర సంక్షేమం వైపు ఒక సమగ్ర అడుగును సూచిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. కోల్ ఇండియా లిమిటెడ్ , మిగతా2లో...


2లో

## చాకలి ఐలమ్మ, మన్మోహన్‌లకు సిఎం నివాళి

## రాహుల్ అమెరికా వ్యాఖ్యల దుమారం

- రివిజన్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు


2లో

## జూబ్లీహిల్స్‌పై కెసిఆర్ సమాలోచనలు

### సీనియర్ నేతలతో తాజా పరిస్థితులపై సమీక్ష



**తొలి అక్షరం/గజ్వేల్,సెప్టెంబర్26:** త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశాలు ఉన్నాయని, ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకొని విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ అన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ–ఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తోపాటు– పలువురు నాయకులతో మిగతా2లో...

## రాష్ట్రానికి భారీ వర్షం హెచ్చరిక

- అప్రమత్తం అయిన ప్రభుత్వం
- అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్26:** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లతో పాటు– సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. భారీ వర్షాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు మంత్రి గారు శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ మిగతా2లో...

# బీహార్‌లో ఎన్నికల తాయిలం

(మొదటి పేజీ తరువాయి)

పశుపోషణ, వ్యవసాయం, –టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.. ఈ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. ఈ నవరాత్రి సందర్భంగా బిహార్ మహిళల సంతోషంలో నేనూ భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు స్క్రీన్‌పై లక్షలాదిమంది మహిళలు కనిపిస్తున్నారు. వారి ఆశీర్వాదాలు మాకు గొప్ప బలం అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ మీకోసం పని చేస్తున్నారు. గత ప్రభుత్వం అలా కాదు. లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ... సీఎం పదవిని కోల్పోయినప్పుడు.. తన సతీమణిని ముఖ్యమంత్రిని చేశారు. తన కుటుంబం గురించి మాత్రమే ఆందోళన చెందారు. మేం మాత్రం బిహార్ ప్రజలందరి కోసం పనిచేస్తామని విపక్ష ఆర్జేడీపై నీతీశ్‌కుమార్ విమర్శలు చేశారు.

# మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

(మొదటి పేజీ తరువాయి)

వర్తించవని పేర్కొన్నారు.అదేవిధంగా అప్‌హోస్టర్డ్ ఫర్నిచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడించారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ వానిటీలపై 50 శాతం టారీఫ్‌లు విధిస్తున్నట్లు– చెప్పారు. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి తీసుకొస్తామన్నారు. జాతీయ భద్రతతో పాటు– ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు– తన సోషల్ మీడియా మాధ్యమం ట్రూత్ ద్వారా ట్రంప్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు తీసుకున్న భారతీయ ఫార్మా పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత ఫార్మా కంపెనీలకు అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తంగా 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసింది. ఇందులో 8.7 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు అమెరికాకే ఎగుమతి అయ్యాయి. అంటే మొత్తం ఎగుతుల్లో ఇది 31 శాతం. ఇక అగ్రరాజ్యంలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45 శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15 శాతం మన దేశం నుంచి సరఫరా చేసినవే కావడం గమనార్హం.

# రాహుల్ అమెరికా వ్యాఖ్యల దుమారం

**• రివిజన్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు**

**తొలి అక్షరం/అలహాబాద్, సెప్టెంబర్ 26:** సిక్కుల గురించి వివాదాస్పద వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. ఈ కేసులో రివిజన్ పిటిషన్ స్వీకరించిన వారణాసి స్పెషల్ కోర్టు ఉత్వర్తులను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఈ కేసులో విచారణ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. రాహుల్ 2024లో అమెరికా పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలు అప్పట్లో వివాదాస్పదం అయ్యాయి. భారతదేశంలోని సిక్కులు తలపాగాలు లేదా కారా ధరించడానికి అనుమతి లేదని, గురుద్వారాలలోకి ప్రవేశించడానికి కూడా అనుమతి లేదని ఆయన చేసిన వ్యాఖ్యలపై పిటిషన్ దాఖలైంది. సిక్కులకే కాకుండా ఇండియాలో అన్ని మతాల ప్రజలకు స్వేచ్ఛగా తమ మతాన్ని అనుసరించే అవకాశం లేదని ఆయన విర్జీనియాలో ఓ మీటింగ్ సందర్భంగా అన్నారు. రాహుల్ వ్యాఖ్యలపై 2024 నవంబర్ 28న దాఖలైన పిటిషన్‌ను ప్రత్యేక కోర్టు (ఎంపీ, ఎమ్మెల్యే కోర్టు) విచారణ తర్వాత కొట్టివేసింది. దీంతో నాగేశ్వర్ మిశ్రా అనే వ్యక్తి వారణాసి సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రివిజన్ పిటిషన్ ను స్వీకరించేందుకు 2025 జూలై 21 స్పెషల్ కోర్టు అంగీకరించింది. స్పెషల్ కోర్టు ఉత్తర్వులను రాహుల్ అలహాబాద్ హైకోర్టులో సవాలు చేశారు. ఇరు వైపుల వాదనలు విన్న తర్వాత సెప్టెంబర్ 3న తీర్పును రిజర్వ్ చేసింది కోర్టు. లే–టె–స్టుగా రాహుల్ పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు రిజెక్ట్ చేయడంతో ఆయనపై విచారణ వేగవంతం కానుంది.

# బసరత్ ఖాన్ ఇళ్లల్లో ముగిసిన ఇడి సోదాలు

(మొదటి పేజీ తరువాయి)

అరెస్టు చేశారు. రాజకీయ నాయకులు, వ్యాపారులకు ఆయన లగ్జరీ కార్లు అమ్మినట్టు– ఈడీ గుర్తించింది. విదేశాల నుంచి తెచ్చిన కార్లకు పన్ను ఎగవేత ఆరోపణలతో ఈడీ సోదాలు చేపట్టింది. బసరత్ ఖాన్ ఎవరికి కార్లు విక్రయించారనే దానిపై కూడా ఈడీ అధికారులు ఆరా తీశారు. రూ.కోట్ల మేర కస్టమ్స్ మోసం కేసులో గతంలోనూ బసరత్ ఖాన్ అరెస్టయ్యారు. అక్రమ కార్ల దిగుమతులపై ఈడీ దర్యాప్తును స్వాగతిస్తున్నట్లు– కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. దేశ ఖజానాకు నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విక్రేతలతోపాటు– కొనుగోలుదారుల పైనా విచారణ జరపాలన్నారు.

# చాకలి ఐలమ్మ, మన్మోమన్‌లకు సిఎం నివాళి


**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్26:** తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఆమె పోరాటం తెలంగాణ ఉద్యమానికి స్ఫూరతి అని కొనియాడారు. ఆమె జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే దివంగత ప్రధాని మన్మోహన్‌కు సిఎం నివాళి అర్పించారు. ఆయన జయంతి సందర్భంగా మన్మోహన్‌ను తలచుకున్నారు. ఆర్థికవేత్తగా, సంస్కర్తగా మన్మోహన్ సేవలు చిరస్మరణీయమని అన్నారు.

# జూబ్లీహిల్స్‌పై కెసిఆర్ సమాలోచనలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు– అన్ని నివేదికలు చెబుతున్నాయని కేసీఆర్ అన్నారు. క్షేత్ర స్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి తద్వారా ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు– తెలిపారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్ని అప్రమత్తం చేయాలని కేసీఆర్ సూచించినట్లు– తెలుస్తోంది.

# కిషన్ రెడ్డి చేసిందేమిటో చర్చకు సిద్ధం: మహేశ్ కుమార్ గౌడ్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్26:** బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముద్దాయిగా నిరూపించబడ్డారని శిక్ష తప్పదని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫార్ములా– ఈ కార్ రేసులో కెటిఆర్ తప్పు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..మూసి సుందరీకరణను బిఆర్‌ఎస్‌తో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దు అని సూచించారు. తెలంగాణకు కిషన్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. కేంద్రం దగ్గర బిసి బిల్లు ఎందుకు పెండింగ్ లో ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రయత్నిస్తే బిసి బిల్లు ఆమోదం పొందుతుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

గణనీయంగా పెరగనుంది. రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల్లో బీసీ వర్గాల ప్రాధాన్యం మరింత బలపడనుంది. అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మార్చి 18, 2025న BC కోటాను 42%కు పెంచే బిల్లులు ఆమోదించారు. ఆగస్టు 31న మరో రెండు బిల్లులు ఆమోదించి, %ాజ, ా, దీజ%లకు 50% మించి రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. కానీ అవి పెండింగ్ లో ఉన్నాయి. డెడికేటెడ్ %దీజ% కమిషన్ నివేదిక, కుల సర్వే ఆధారంగా 42% BC కోటా నిర్ణయించారు. ఈ కోటాలో మహిళలకు 50% సబ్–కోటా కూడా ఉంటుంది. జిల్లా కలెక్టర్లు రిజర్వేషన్ మ్యాట్రిక్స్‌ను సీల్డ్ కవర్లలో పంచాయతీ రాజ్ విభాగానికి సమర్పించారు. ఈ మ్యాట్రిక్స్ ప్రకారం, గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు , జిల్లా పరిషత్తులు లో కోటాలు నిర్ణయిస్తారు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగంకు సిఫార్సు చేస్తుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుంది. ఎన్నికలు దశలవారీగా జరుగుతాయి. మొదటి దశలో జిల్లా పరిషత్తులు చైర్మన్‌లు (31), జెడ్పీటీసీలు లు (566), ఎంపీపీ ప్రెసిడెంట్లు (566), ఎంపిటీసీలు(5,773) ఎన్నికలు. రెండో దశలో గ్రామ పంచాయతీలు (13,000ం) జరుగుతాయి. అయితే ఈ జీవో చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. సెప్టెంబర్ 24న తెలంగాణ హైకోర్టు, 42% బీసీ కోటాపై పిటిషన్‌ను తిరస్కరించింది. "జీవోజారీ కాలేదు, తొందరపడి పిటిషన్ వేశారు" అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఇప్పుడు జీవో జారీ అయినందుకు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉందని కోర్టులో పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.

# కోల్ ఇండియా కార్మికులకు లక్ష

(మొదటి పేజీ తరువాయి)

దాని అనుబంధ సంస్థలలో, కార్మికుడి వరకు, సమానత్వం, ఐక్యత, కోల్ పరివార్ ఒక గుర్తింపును సూచిస్తూ యూనిఫాం డ్రెస్ కోడ్ పరిచయం. ఎక్స్–గ్రేషియా పరిహారాన్ని రూ. 15 లక్షల నుండి రూ. 25 లక్షలకు పెంచారు. ఇది కష్ట సమయాల్లో కుటుంబాలను ఆదుకోవాలనే నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పండుగ సీజన్ ప్రారంభంలో వస్తున్న ఈ ప్రకటన, ప్రతి కార్మికుడి గౌరవం, సంక్షేమంతో అభివృద్ధి ముడిపడి ఉందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఇది కేవలం ఆర్థిక బహుమతి మాత్రమే కాదు, దేశానికి ఇంధనంగా నిలిచే బొగ్గు పరివార్‌కు గుర్తింపు, కృతజ్ఞత, సాధికారత సందేశమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వం, విధానాలలో ప్రజలను హృదయంలో ఉంచడానికి మార్గనిర్దేశం చేసింది. పనితీరులో దృఢంగా ఉండటమే కాకుండా కరుణ స్ఫూర్తితో కూడిన రంగాన్ని నిర్మించడానికి మోదీ దిశానిర్దేశం స్ఫూర్తినిస్తుందని కేంద్ర మంత్రి అన్నారు. భారతదేశ బలం దాని కార్మికుల ఐక్యత, దాని దృక్పథంలోని స్పష్టతలో ఉందని బొగ్గు పరివార్ కలిసి నిరూపించింది. మన సోదరభావంలోని ప్రతి సభ్యునికి కొత్త ప్రమాణాలను నిర్దేశించడానికి, బలమైన, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి కృషి చేస్తూనే ఉంటామన్నారుప్రధాని మోదీ చెప్పినట్లుగా, "సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మంత్రం ద్వారా మార్గనిర్దేశం చేసిన భారతదేశం ఇప్పుడు ప్రపంచాన్ని నెమ్మదిగా వృద్ధి పట్టు నుండి విముక్తి పొందేలా సహాయపడే స్థితిలో ఉంది." ఈ మాటలు బొగ్గు రంగం పురోగతి, సంక్షేమం రెండింటికీ మూల స్తంభంగా ఉండేలా చూసుకుంటూ, నూతన దృఢ సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు స్ఫూర్తి నిస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# రాష్ట్రానికి భారీ వర్షం హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ జితేందర్‌తో కలిసి కలెక్టర్లు, ఎస్పీలు, హైడ్రా, జీహెచ్‌ఎంసీ అధికారులతో –టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గడిచిన 24 గంటల్లో భారీ వర్షాలు కురిసిన ప్రధానంగా రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో చేపట్టాల్సిన చర్యలు, వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఇరిగేషన్, రవాణా, విద్యుత్, హైడ్రా, జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ విభాగాలు సమన్వయంతో పనిచేసి జనజీవనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణలో అతిపెద్ద పండుగైన దసరాకు ముఖ్యంగా హైదరాబాద్ నగరం నుంచి ప్రజలు సొంత గ్రామాలకు వెళతారని, వారి రవాణాకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లాలో కురిసిన అతిభారీ వర్షాల వల్ల మూసీ నదిలోకి భారీ వరద వస్తోందని, దీనిని దృష్టిలో పెట్టు–కొని మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైనచోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే శివాజీ బ్రిడ్జి కింద భూలక్ష్మీ ఆలయం సమీపంలోని లోతట్టు– ప్రాంతాల్లో నివసిస్తున్న 55 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు– వెల్లడించారు. మూసీ నదిలో నీటి ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు నిరంతరం పర్యవేక్షణలోనే ఉండాలని సూచించారు. ముఖ్యంగా హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాలకు భారీ వరద వస్తున్నందున ముందు జాగ్రత్త చర్యగా వస్తున్న వరదను అంచనా వేసి అంతే పరిమాణంలో ఈ రెండు జలాశయాల నుంచి దిగువకు నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. రెండు జలాశయాల నుంచి నీటిని విడుదల చేసే సమయంలో లోతట్టు– ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైతే షెల్టర్ హోమ్‌లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నిండాయని, రాబోయే వర్షాల వల్ల చెరువులు, కుంటలకు గండ్లు పడకుండా నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే లో–లెవెల్ కాజ్‌వేలు వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు– చేయాలని ఆదేశించారు. జలాశయాలు, జల వనరుల వద్ద సెల్ఫీలు దిగకుండా యువతను నివారించాలని సూచించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెస్క్యూ ఆపరేషన్ టీ–మ్‌లను, అలాగే ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలను రంగంలోకి దించాలని ఆదేశించారు.

# పర్యాటక అభివృద్ధిపై ప్రభుత్వ దృష్టి

**• నేడు శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్**

**• హాజరుకానున్న సిఎం రేవంత్**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్26:** పర్యాటక రంగం అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్ శనివారం జరుగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. టూరిజం కాంక్లేవ్ ద్వారా పర్యాటక రంగానికి రూ.15 వేల కోట్ల పెట్టుబడులు, 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. హుస్సేన్ సాగర్‌లో డబుల్ డెక్కర్ బోట్‌ను 'ముచుకుందా' పేరుతో నేడు ప్రారంభించనుంది. అలాగే, తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, వెల్‌నెస్ సెంటర్లు, రిసార్టులు, ఫైవ్‌స్టార్ హోటళ్లు ఏర్పాటు– చేయనుంది. అలాగే, ఫిల్మ్ ఇన్ తెలంగాణ పోర్టల్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రారంభించనుంది. సినిమా షూటింగ్స్‌కు తెలంగాణ ప్రభుత్వం సింగిల్ విండో అనుమతులు ఇవ్వనుంది. మెడికల్ వాల్యూ టూరిజం పోర్టల్ ప్రారంభించనుంది. ప్రపంచం నలుమూలాల నుంచి పేషెంట్లకు సౌకర్యం కల్పించనుంది. తెలంగాణలో హెలికాప్టర్ టూరిజం ప్రారంభించనుంది. సోమశిల – శ్రీశైలం రూట్‌లో తొలి సర్వీసులు కల్పించనుంది. వీటితో పాటు– సీప్లేన్ టూరిజం కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. టూరిజం పోలీస్ ఫోర్స్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. టూరిజం పోలీస్ ఫోర్స్‌లో 15 మంది నుంచి 90 మందికి పెంచనుంది. ఇందుకోసం ఐఆర్‌సీటీసీ, ట్రావెల్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. అలాగే, డిజిటల్ టూరిజం కార్డును కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది.





# కెసిఆర్‌కు రుణపడి ఉంటా: మాగంటి సునీత

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్26:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీతను గులాబీ బాస్ కేసీఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాగంటి సునీత మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎవరైనా టికెట్ ఆశించవచ్చని... కానీ తనమీద నమ్మకంతో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. కేసీఆర్ చేసిన అభివృద్ధే తనను జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాను ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికల్లో పోటీ– చేయాల్సి వస్తోందని ఎప్పుడూ అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు మాగంటి సునీత. తన భర్త మాగంటి గోపీనాథ్ పోటీ– చేసినప్పుడు బ్యాగ్రౌండ్ వర్క్ చేశానే తప్పా... బయటకు రాలేదని చెప్పుకొచ్చారు. తన భర్త గోపీనాథ్ మరణాన్ని ఇప్పటికీ జూబ్లీహిల్స్ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలకు గోపీనాథ్ పెద్ద కొడుకుగా ఎప్పుడూ అందుబాటు–లో ఉండేవారని స్పష్టం చేశారు. పార్టీలో అందర్నీ కలుపుతూ ముందుకు వెళ్తానని వెల్లడించారు. బీఆర్‌ఎస్ నాయకత్వం మద్దతుతోనే ఇక్కడి వరకూ వచ్చానని క్లారిటీ– ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌ను తన భర్త గోపీనాథ్ పటిష్టంగా తయారు చేశారని మాగంటి సునీత పేర్కొన్నారు.

# రేవంత్ వైఖరి వల్లనే ఎల్ అండ్ టి నిష్క్రమణ

**• మండిపడ్డ బిఆర్‌ఎస్ నేత కెటిఆర్**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్26:** సిఎం వైఖరి వల్నే ఎల్ అండ్ టి మెట్రోను వదులుకుందని కెటిఆర్ అన్నారు. అనేక కష్టాలు ఎదుర్కొని ఎల్ అండ్ టీ .. మెట్రోను నడిపింది. దాని నిష్క్రమణ రాష్ట్ర ప్రభుత్వానికి మాయని మచ్చ. పెట్టుబడిదారులను సాక్షాత్తూ ముఖ్యమంత్రే బెదిరిస్తున్నారు. నియంతలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ మెట్రోకు మంచి డిమాండ్ ఉండేదని, తాము దిగిపోయే నాటికి దేశంలోనే రెండో అతిపెద్ద వ్యవస్థగా ఉందని కేటీఆర్ అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడే ఎయిర్‌పోర్టు మెట్రోకు కూడా శంకుస్థాపన చేసినట్లు– చెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో వైఎస్‌ఆర్ ఓఆర్‌ఆర్ నిర్మించినప్పుడు ఒక మంచి పని చేశారని, రోడ్డు పక్కన కొంత భూమిని అదనంగా వదిలారని చెప్పారు. 400 కి.మీ మేర మెట్రో విస్తరణకు కేసీఆర్ ప్రణాళికలు రచించారు. దశలవారీగా మెట్రో విస్తరణకు గతంలో కేబినెట్ ఆమోదం తెలిపింది. అధికారంలోకి రాగానే రేవంత్‌రెడ్డి అనాలోచితంగా ఎయిర్‌పోర్టు మెట్రోను రద్దు చేశారు. ఆయన తలచుకుంటే ఇప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో పూర్తయ్యేది. భూసేకరణ ఇబ్బంది కూడా లేదు. ఎయిర్‌పోర్టు మెట్రో కొనసాగించాలని ఎల్ అండ్ టీ– కోరింది. అందుకు రేవంత్‌రెడ్డి ఒప్పుకోలేదు. అప్పటి నుంచే సీఎం, ఎల్ అండ్ టీ– మధ్య గొడవ మొదలైంది. రేవంత్‌రెడ్డి వల్ల ఆ సంస్థ చాలా ఇబ్బంది పడింది. ఆయన వైఖరి వల్లే ఆ సంస్థ వెళ్లిపోతోంది.

# లంబాడీల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలి

**• సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ నందులాల్ నాయక్**



**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 26:** మానుకోట జిల్లా కేంద్రంలో ఈనెల 28 న మానుకోట లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో లంబాడీల ఆత్మగౌరవ సభకు లంబాడి బిడ్డలు అందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి తండా ప్రతి జిల్లా రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు మేధావులు మహిళలు రైతులు కార్మికులు అందరూ విధిగా జాతి కోసం జరిగే పోరాటంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ నందులాల్ నాయక్, సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు రమేష్ నాయక్ కోరారు. శుక్రవారం నరసింహులపేట మండల కేంద్రంలో మానుకోట లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాలోత్ సురేష్ నాయక్,నరేష్ నాయక్,నాయకులు శంకర్ నాయక్ , భూక్యా రవి నాయక్,యాకుబ్ నాయక్,తదితర నాయకులు పాల్గొన్నారు

# ముంబైలోని రాజగృహ, చైత్య భూమిని దర్శించుకున్న కెవిపిఎస్ నాయకులు






**తొలి అక్షరం/నరసింహుల పేట. సెప్టెంబర్ 26:** మహారాష్ట్ర ముంబైలోని దాదర్ చౌ పట్టీలో ఉన్న సామాజిక ఆత్మగౌర సిద్ధాంతాలకు న్యాయ చిహ్నంగా గుర్తింపు కలిగిన పవిత్ర స్థలం అనీ కెవిపిఎస్ నాయకులు మందుల యాకుబ్ అన్నారు శుక్రవారం ముంబైలోని బాబాసాహెబ్ అంబేద్కర్ నివాసం ఉన్న ఇల్లు అయినటువంటి రాజగృహ సందర్శించారు అంబేద్కర్ గారు భారతదేశానికి దిక్సూచి అయిన భారత రాజ్యాంగాన్ని ఈ ఇంటి ఆవరణలోనే ఉండి పూర్తిగా తన మేధోమథనం తోటి అధ్యయనం చేసి సువర్ణ అక్షరాలతో లిఖించారు అన్నారు అనంతరం పవిత్ర కార్యస్థలంగా భావించే చైత్య భూమిలోని అంబేద్కర్ గారి సమాధిని సందర్శించి ఘన నివాళులు అర్పించారు 1956 డిసెంబర్ 6న ఢిల్లీలో మరణించగా అంత్యక్రియలు డిసెంబర్ 7న చైత్య భూమిలో జరిగాయి ఇట్టి ప్రదేశాలను కెవిపిఎస్ నాయకులు మందుల యాకూబ్ నకిరేకంటి స్వామి సందర్శించారు

# మా గిరిజనులనే టార్గెట్ చేస్తారా' బాలాజీ నాయక్ నిప్పులు

**• అధికారుల నిర్లక్ష్యం • ఖాళీగా ఉన్న 300 డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలి**

**• ముంపు బాధితుల తరలింపుపై మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్ తీవ్ర హెచ్చరిక**



**తొలి అక్షరం/బాచుపల్లి సెప్టెంబర్ 26:** బాచుపల్లి ఇంద్రానగర్‌లోని బైరన్ చెరువు నిండు కుండలా మారడంతో, చెరువు పక్కన గుడిసెలు వేసుకుని జీవిస్తున్న వందలాది పేద గిరిజన కుటుంబాలు భయం గుప్పిట్లో బిక్కుబిక్కుమంటున్నాయి. ముంపు పేరుతో వారిని బలవంతంగా తరలించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు స్థానికుల్లో తీవ్ర ఆందోళన నింపుతున్నాయి. ఈ అంశంపై స్థానిక మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్ భగ్గుమన్నారు.బైరన్ చెరువు ముంపును అడ్డుపెట్టుకుని, గిరిజనులనే లక్ష్యంగా చేసుకోవడం వెనుక స్వార్థ రాజకీయాలు దాగి ఉన్నాయని ఆయన ఆరోపించారు.“మా గిరిజనలను ఎందుకు అంత టార్గెట్ చేస్తున్నారు పేదల కష్టాలపై కొంతమంది నాయకులు స్వార్థ రాజకీయాలు ఆడుతున్నారు. అధికారులు కూడా వారి మాటలు విని బానిసలలా వ్యవహరిస్తున్నారు,” అంటూ నాయక్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. **ఖాళీ ఇళ్లపై ప్రశ్నల వర్షం** ముంపు బాధితుల తరలింపు అంశాన్ని ప్రశ్నిస్తూ, నాయక్ కీలకమైన డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. “ఇదే ప్రాంతంలో 300 పైచిలుకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఖాళీగా ఉన్న విషయం అందరికీ తెలిసిందే. ఇంతటి విపత్తులో ఉన్న పేద బాధితులకు ఆ ఇళ్లను ఎందుకు కేటాయించడం లేదు ప్రభుత్వం తక్షణమే ఆ ఇళ్లను ఈ ముంపు బాధితులకు అప్పగించాలి. లేనిపక్షంలో, మా గిరిజన కుటుంబాల తరఫున తీవ్ర పోరాటం తప్పదని” ఆయ హెచ్చరించారు.**“మా జీవనాధారం ఎక్కడ”**స్థానిక గిరిజనులు తమపై జరుగుతున్న అన్యాయం తట్టుకోలేకపోతున్నామని కన్నీటిపర్యంతమయ్యారు. “మా గుడిసెలను కూల్చేస్తే మా జీవనాధారం ఎక్కడ రోడ్డుపైకి నెట్టి మమ్మల్ని నిరాశ్రయులను చేయకండి,” అంటూ వారు తమ గోడు వెళ్లబోసుకున్నారు.ప్రస్తుతం తాత్కాలిక పునరావాసం కాదు, తమకు శాశ్వత పరిష్కారం చూపాలని, ముఖ్యంగా ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను తక్షణమే కేటాయించాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు..

# మండల కేంద్రంలో దేవి నవ నవరాత్రి ఉత్సవాలు దుర్గామాత సేవాసమితి

**- ప్రియదర్శిని యూత్ క్లబ్ కన్వీనర్ చల్లా రగోత్తం రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 26:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రాల్లో శ్రీ మాత్రే నమః జై భవాని జై జై భవాని నెక్కొండ లో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం బొడ్రాయి వద్ద దేవీ నవరాత్రులు పురస్కరించుకొని దుర్గామాత సేవా సమితి ఆంజనేయ స్వామి దేవాలయం నెక్కొండ ఆధ్వర్యంలో ప్రియదర్శిని యూత్ క్లబ్ కన్వీనర్ కరెంటు డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఏ ఈ చల్లా రగోతం రెడ్డి, దుర్గమ్మను దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేతుల సారంగపాణి యాదవ్, బొమ్మెర బోయిన రమేష్ యాదవ్, బైర్ మల్లేష్, గంధం రాజు, వినయ్ సత్తిరెడ్డి,వెంకన్న,ధర్మయ్య రాజేష్, రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ 137వ జయంతి

**• నెక్కొండ మండల కేంద్రంలో విగ్రహాన్ని ఆవిష్కరించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి**





**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆమె 1 3 7 వ , జ య ం తి ని పురస్కరించుకొని ఆవిష్కరించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, ఈ కార్యక్రమంలో దొంతి మాధవ రెడ్డి, మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, దోపిడీ నుండి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం మరవలేనిదన్నరు. దొరల దోపిడీ నుండి రజాకారుల వికృత చేష్టల నుండి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం రాబోయే తరానికి ఆదర్శంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, డాక్టర్ పులి అనిల్, మండల అధ్యక్షులు బక్కి అశోక్,డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, ప్రెసిడెంట్స్ మాదటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, వర్కింగ్ పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు, పోలిశెట్టి బాను,అనుముల శ్రీధర్ రెడ్డి, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ,మార్కెట్ డైరెక్టర్ లు రావుల మహిపాల్ రెడ్డి, దుడిమెట్ల కొమురయ్య,దొడ్డ విజయ్,తాళ్లూరు నరసింహస్వామి, యూత్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారపు శిరీష– రాము, ఈదునూరి ప్రభాకర్,కదురు మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్,మహమ్మద్ అన్వర్, మొహమ్మద్ అఫ్జల్ షేక్ యాకుబ్ పాషా, పాషానేతుల సారంగపాణి,పొట్లపల్లి వీరస్వామి, తాళ్లపల్లి భాస్కర్, ఈదునూరి దిలీప్, ఉషిల్లపాటి రాజు,బొల్లెబోయిన సురేష్, రావుల రాజు,బానోతు వీరన్న, లావుడ్యా రమేష్,రజక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, బిఆర్ఎస్ నాయకులు అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 26:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తొలి భూ పోరాటానికి నాంది పలికిన తెలంగాణ వీర వనిత, తెలంగాణా సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహం రజకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెక్కొండ మాజీ పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, మరియు కొమ్ము రమేష్ యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, రజక సంఘ అధ్యక్షులు రామారపు వీరస్వామి, తాటిపెల్లి శివకుమార్, ఈదునూరి యాకయ్య, కొనేజేటి బిక్షపతి, కారింగుల సురేష్, దేవనబోయిన వీరభద్రయ్య, రామారపు శోభ పుండరీకం, పలుసం నవీన్, గాదె భద్రయ్య, రామారపు లక్ష్మీనారాయణ, రామారపు భద్రయ్య, రామారపు రాము, బొడ్డుపల్లి రాజు, బండారి రమేష్ యాదవ్, రామారపు రమ, రేగుల అశోక్, గంద్రకోటి నరేందర్, పొట్లపెల్లి సురేష్, రామారపు విజయ్, కోడూరి నగేష్, రామారపు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**తొలి అక్షరం/గణపురం, సెప్టెంబర్ 26:** దుర్గా మాత చల్లని దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని కేటీకే – 6 ఇంక్లైన్, కేటీకే – 5 ఇంక్లైన్, భూపాలపల్లి ఏరియా మైన్స్ రెస్క్యూ స్టేషన్ తో పాటు గణపురం మండలం బసవరాజుపల్లి శివారులోని కేటీకే – 8 ఇంక్లైన్ మరియు బుద్ధారం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగిన దుర్గా మాత పూజలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా అన్నప్రసాద కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దుర్గా మాత చల్లని దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. అమ్మవారి కృపతో ప్రజలంతా దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే దుర్గా దేవీని వేడుకున్నారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, సింగరేణి కార్మికులు ఉన్నారు.

# రామన్నపేట గ్రామంలో పీఎం ఆవాస్ యోజన సర్వేని పరిశీలిస్తున్న రామన్నపేట ఎంపీడీవో ఎంపీవో ఆవుల రాములు



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 26:** రామన్నపేట మండల కేంద్రంలో పీఎం ఆవాస్ యోజన సర్వే ని పరిశీలిస్తున్నరామన్నపేట ఎంపీడీవో ఆవుల రాములు పిఎం ఆవాస్ త్వరగా పూర్తిచేయాలనిఆదేశాలు ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో రామన్నపేట ఎంపీ ఓ పంచాయతీ సెక్రెటరీ ఈవో తదితరులు పాల్గొన్నారు



# గండ్ర పరామర్శ

**తొలి అక్షరం/గణపురం:** మండలంలోని మైలారం గ్రామ వాస్తవ్యులు సీనియర్ నాయకులు భైరగాని కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి శుక్రవారం పరామర్శించారు. వారి వెంట మండల పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి ఉన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి




**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 26:** దంతాలపల్లి మండలంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె ప్రతిమకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. బండి యాకనాదం పొన్నంటి బాలాజీ.కొడుపుగంటిఅంజి కందగట్ల యాకయ్య కోడి స్వామి బండి రవి మల్పరాజు. అశోక్ కందగట్ల గణేష్ పాల్గొన్నారు

# పండ్ల మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 26:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రజక సంఘం కుల పెద్దమనిషి రామారపు వీరస్వామి,రామారాపు లక్ష్మీనారాయణ వారి ఆధ్వర్యంలో హై స్కూల్ సెంటర్ చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద విగ్రహం వద్ద జాతీయ నంది అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య దానిమ్మ పండ్ల మొక్కను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచాలన్నారు. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామారపు శిరీష – రాము, బొడ్డుపల్లి రాజు,బండి నరేష్, ఫైండ్ల కుమారస్వామి, పాయింట్ల సురేష్,రామారపు ప్రశాంత్, రామారపు అజయ్,రామరపు మహేష్, బండి రాహుల్, రామారపు సంతోష్ రామారపు విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సన్నాహం ట్రైనింగ్ కార్యక్రమంలో మండల అధికారులు




**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 26:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల కేంద్రంలో రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని జడ్పిటిసి, ఎంపీటీసీ గ్రామపంచాయతీ ఎలక్షన్స్ గాను 2025 ట్రైనింగ్ పోలింగ్ అధికారులు మరియు ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల కు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో టి రమేష్ ఆర్ఓఎస్ ఆర్వో ఎస్ పి ఓ ఎస్ మరియు నెక్కొండ మండల తహసిల్దార్ వేముల రాజకుమార్, నెక్కొండ మండల ఎం,ఈ, ఓ, నెక్కొండ మండల ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ లో పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే మురళి నాయక మా రైతు గోడు వినండి సార్..!"



**తొలి అక్షరం/నెల్లికుదుర్ సెప్టెంబర్ 26:** నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి గ్రామ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పంటలపై కోతల కరాళ నృత్యం ఆగడాలు సాగిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామంలోని రైతులు చెబుతూ ఏ పంట వేసిన, కష్టపడి నీరుపోసి పెంచితే.. కోతలు దాడి చేసి నాశనం చేస్తున్నాయి. పొలాల్లో మొలకెత్తగానే పీక్కుంటున్నాయి, పత్తికాయలు పుష్పించే దశలోనే నాశనంచేస్తున్నారు. మాకు భరోసా లేకుండా పోతోంది.. ఒక్క క్షణం కూడా మా పంటలు సురక్షితం కావడం లేదు" అని వాపోయారు.ప్రతి సంవత్సరం పంటపై పెట్టిన కష్టార్జిత ధనం వృథా అవుతుందని, జీవనోపాధి కష్టాల్లో మునిగిపోతున్నామని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. కోతల బెడదతో తమ భవిష్యత్తు చీకటిలో మునిగిపోతోందనిమండిపడుతున్నారు.మా సమస్యను గౌరవనీయ ఎమ్మెల్యే వినాలి. వెంటనే చర్యలు తీసుకోవాలి. కోతలపై చట్టపరమైన చర్యలు తీసి, మాకు న్యాయం చేయాలి. మా పంటలే మా ప్రాణాలు.. వాటిని కాపాడండి" అని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## నల్ల సుమన్ మృతి చాలా బాధాకరం: నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 26:**రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నల్ల సుమన్ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన.,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తహశీల్దార్ లావణ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ లావణ్య మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వారికి రెవిన్యూ సిబ్బంది తరుపున నివాళులు అర్పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సఫియోద్దీన్,ఆర్ ఐ మల్లిఖార్జున్ రావు,ఏఆర్ఐ వెంకటేశ్వర్లు,సర్వేయర్ సప్న, జూనియర్ అసిస్టెంట్లు రవీంద్ర చారి,నవనీత,రవి,సంజీవ, రికార్డ్స్ అసిస్టెంట్స్ స్వప్న, అనిత,శైలు,చైన్మేన్ బాబు, టైపిస్టు కంప్యూటర్ ఆపరేటర్ రమేష్, జిపిఓలు సత్యనారాయణ, వీరయ్య,శ్రీనివాస్ చారి, యాదయ్య, రాజయ్య, నరసింహ,వీరాచారి, ఓఎస్లు బాలనర్సయ్య, సబ్యుద్దీన్, మధుసూదన్, మల్లయ్య పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సిబ్బందికి దసరా సెలవులు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 26:** తెలంగాణలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని టీచర్లు,సహాయకులకు ప్రభుత్వం సెప్టెంబరు 27 నుంచి అక్టోబరు 4 వరకు దసరా సెలవులు ప్రకటించింది. సెలవు రోజుల్లో లబ్ధిదారులైన గర్భిణులు, బాలింతలు,చిన్నారులకు ఇంటివద్దకే రేషన్ పంపే విధానాన్ని అమలు చేయాలని సూచించింది. ఈ మేరకు మహిళా శిశుసంక్షేమశాఖ సంచాలకురాలు శృతిఓజ ఉత్తర్వులు జారీ చేశారు.తిరిగి అంగన్‌వాడీ కేంద్రాలు అక్టోబరు 6న ప్రారంభమవుతాయని వెల్లడించారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు అకృత్యాలను ధైర్యంగా ఎదుర్కోవాలి

**● ఇనుగుర్తి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్ గౌడ్**



**తొలి అక్షరం/ఇనుగుర్తి సెప్టెంబర్ 26:** ఇనుగుర్తి మండల నేటి మహిళలు చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని, తమపై అనాదిగా జరుగుతున్న అకృత్యాలను ధైర్యంగా ఎదుర్కొని, సమాజంలో మహిళా శక్తిని చాటాలని ఇనుగుర్తి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్ గౌడ్ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలను కొనియాడారు.నిజాం భూస్వామ్య పెత్తందారులపై పోరాటం చేసిన వీరవనితఐలమ్మ చరిత్రను గుర్తుచేస్తూ, ఆమె నిజాం ప్రభువు తొత్తులైన భూస్వామ్య పెత్తందారులపై మొక్కవోని ధైర్యంతో పోరాటం చేశారని అన్నారు. వారి అధీనంలో ఉన్న వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టిన వీర వనితగా ఐలమ్మ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం కావాలని ఆయన అన్నారు.

## మహర్షి డిగ్రీ కళాశాల స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం






**తొలి అక్షరం/ములుగు, సెప్టెంబర్ 26:** మహర్షి డిగ్రీ కళాశాల, ములుగు. జిల్లా కేంద్రంలోనిమహర్షి డిగ్రీ కళాశాల లో ఏర్పాటుచేసిన ఎన్ఎస్ఎస్ ఏడు రోజుల ప్రత్యేక క్యాంపు శుక్రవారం ముగింపు సమావేశాన్ని కళాశాల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చి రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఏడు రోజులలో వాలంటీర్లు చేసిన సేవా కార్యక్రమాలను అభినందించారు. స్కిల్ డెవలప్మెంట్లి ప్రోగ్రాం ను చివరి రోజు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ క్యాంపు ద్వారా విద్యార్థి వ్యక్తిగత నైపుణ్యాలు అభివృద్ధి చెందడమే కాకుండా మానసిక సమస్యలు తొలగి విద్యార్థి కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందుతాయని దీని ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను సులభంగా పరిష్కరించుకోగలుగుతారని సూచించారు. వాలంటీర్లు చేసిన సేవలు గాను వారికి కళాశాల యాజమాన్యం బహుమతులు అందించి వారి సేవలను కొనియాడారు. తదుపరి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎయిడ్స్ వ్యాధి వ్యతిరేక ర్యాలీని ములుగు పరిసరాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ సంజయ్ కుమార్ ప్రోగ్రాం ఆఫీసర్ తడక సుధాకర్, డైరెక్టర్ ఎస్ వెంకట్ రెడ్డి అధ్యాపకులు ఎస్ కుమార్, కె నరేష్, ఆర్ శాంత కుమార్, వంశీ , అభిలాష్, రమ్య మరియు , వాలంటీర్లు పాల్గొన్నారు.

## దుర్గాదేవి పూజల్లో పాల్గొన్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 26:**రామన్నపేట మండల కేంద్రంలోని పాత బస్ స్టేషన్ వద్ద దేవి శరన్నవరాత్రి దుర్గ మాత పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని పూజలు చేసి దుర్గామాత ఆశీస్సులు రామన్నపేట పట్టణం పై మరియు జనం పెల్లి గ్రామం పై ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని దుర్గామాతను వేడుకోవడం జరిగింది జనం పెల్లి గ్రామంలో దుర్గామాత వద్ద పూజలు చేయడం జరిగింది ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ వేమవరం సుధీర్ బాబు ఎండి అమీర్ మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య నాయకులు ఆవుల శ్రీధర్ ఎండి అజాజ్ బొల్లం సతీష్ జాల అమరేందర్ రెడ్డి నల్ల సైదులు బాసాని రాజు కల్లూరి నరేష్ వంగాల సంపత్ గట్టు శేఖర్ తంగేడి పల్లి బాబు వంగాల గోవర్ధన్ వంగాల బాబు గణేష్ స్వామి శ్రీను చందు సాయి రామలింగం మింటు దుర్గామాత భవానీలు తదితరులు పాల్గొనడం జరిగింది

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై సంచలన వ్యాఖ్యలు చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ మదర్ డైరీ ముగ్గురు చైర్మన్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలి అని అన్నారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై సొంత పార్టీ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భువనగిరి జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి పార్టీ వ్యతిరేక రాజకీయాలు చేయకు... మదర్ డైరీ ఎన్నికల్లో మా ప్రాంత నాయకులు కొంతమంది బిఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకుంటున్నారు. రాజకీయ వ్యభిచారం మానుకో. మీ బంధుత్వం కోసం కాంగ్రెస్ పార్టీ ని బొందపెట్టకు.మదర్ డైరీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే నైతికంగా బాధ్యత వహిస్తూ బీర్ల ఐలయ్య రాజీనామా చేయాలి. బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీని నాశనం చేసే కుట్ర చేస్తున్నాడు. ప్రలోభాలకు గురి కాకుండా ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి.కాంగ్రెస్ పార్టీ ఓడితే నాయకులు,కార్యకర్తలు మీకు సరైన బుద్ధి చెపుతారు. బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రాజకీయ వ్యభిచారం చేస్తే మంచిది.

## వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు

**ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





**తొలి అక్షరం/ములుగు, సెప్టెంబర్ 26:** వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంఘ నాయకులతో కలసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వీరోచిత పోరాటం ఎప్పటికీ మర్చిపోలేనిదని, ఆమె ధైర్యసాహసాలు, సమానత్వం కోసం చేసిన త్యాగాలు నేటి తరాలకు స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ భూ హక్కుల కోసం పోరాడిన తొలి మహిళా పోరాటయోధురాలుగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. పోరాటం సామాజిక సమానత్వానికి, మహిళా సాధికారతకు నాంది పలికిందని, ఈ తరం యువత ఆమె స్ఫూర్తిని అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ కేవలం ఒక మహిళ మాత్రమే కాదు, సామాజిక చైతన్యానికి మార్గదర్శి, ఆమెను స్మరించుకోవడం ద్వారా కొత్త తరాలు సమాజ నిర్మాణానికి దిశా నిర్దేశం పొందుతాయి" అని అన్నారు.ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా ఆమె త్యాగాలను స్మరించుకోవడం, కొత్త తరాలకు తెలియజేయడం జరుగుతోం దనీ, ఆమెను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.వీర నారీ చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యం.సర్దార్ సింగ్, మణికంట రజక సంఘం చాకలి ఐలమ్మ జయంతి నిర్వహణ కమిటీ అధ్యక్షుడు నగరపు రమేష్, ఉపాధ్యక్షుడు పరికిరాల రవి, ప్రధాన కార్యదర్శి చాపర్తి రాజు, కోశాధికారి ఎన్నిండ్ల మహేందర్, రజక సంఘం మహిళ అధ్యక్షురాలు బండి అరుణ, సహాయ కార్యదర్శి గూడెళ్ళి ఓదెలు, కొత్త పెల్లి దయాకర్, సలహాదారులు నేరెళ్ళ శంకర్, జాలిగం శ్రీనివాస్, కమిటి సభ్యులు పావురాల బిక్షపతి, వడ్డేపల్లి సారంగపాణి నాంపెల్లి స్వామి, వైనాల సదానందం, బి సి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సాడలు, కుమారస్వామి, ప్రతాప్,నాల్గోవ తరగతుల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 26:** రామన్నపేట మండలం ఇస్కిల్లా గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పైళ్ల ప్రతాపరెడ్డి అనారోగ్యానికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని మనోధైర్యం కల్పించడం జరిగింది అదే గ్రామానికి చెందిన పైళ్ల సత్యనారాయణ రెడ్డి అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా అతనిని కూడా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మనోధైర్యం కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు సాల్వేర్ అశోక్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం మాజీ సర్పంచ్ బందెల యాదయ్య సింగిల్ విండో డైరెక్టర్ పైల వెంకటరెడ్డి నాయకులు సుర్కంటి నర్సిరెడ్డి కావటి లింగయ్య పోషబోయిన భద్రయ్య వల్లమల్ల అశోక్ ఎడ్ల సురేష్ నల్ల సైదులు దడిపల్లి మహేష్ సిద్ధగోని శీను సుర్కంటి నరేందర్ గురుసే సతీష్ నవీన్ కళ్లెం స్వామి కర్రె శీను తదితరులు పాల్గొనడం జరిగింది

## గొర్రెల,మేకల దొంగలను వెంటనే గుర్తించాలి

**డిసిపి ఆకాంక్ష్ యాదవ్‌కు జిఎంపిఎస్ జిల్లా కమిటీ విజ్ఞప్తి**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 26:**యాదాద్రి భువనగిరి జిల్లా డిసిపి ఆకాంక్ష్ యాదవ్ ని శుక్రవారం రోజున కలిసి జిల్లాలో గొర్రెల మేకల దొంగలను వెంటనే గుర్తించి చట్ట పరిధిలో కఠినంగా శిక్షించి వృత్తిదారులకు నష్ట పరిహారం ఇప్పించాలని భువనగిరి జోన్ డిసిపి ఆకాంక్ష్ యాదవ్ కు గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సంధర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మద్దెపురం రాజు,దయ్యాల నర్సింహ్మా మాట్లాడుతూ ఇటీవలి కాలంలో భువనగిరి మండలం రాయిగిరి, బీబీనగర్ మండలం గొల్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో నీలంబావి,రాయరావుపేట ప్రాంతంలో సుమారు 47 గొర్రెలు,1పొట్టేలు,3 మేకలు దోపిడీకి గురయ్యాయని ఇట్టి విషయాన్ని బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి వారం రోజులు దాటినా ఎటువంటి పురోగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాయరావుపేటలో మేకలను ఎత్తుకెళ్ళిన నాలుగు చక్రాల వాహనం వీడియో ఫుటేజీని బాధితులు పోలీసులకు చూపెట్టినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.హైదరాబాద్ నగరం పరిసర ప్రాంతాలలో జీవాల దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి వీటిని అరికట్టేందుకు రాత్రిపూట పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్లంల సత్యనారాయణ,గంగదేవి జంగయ్య,ఉడుత నర్సింహ్మా, ఎర్రబోయిన మహేష్, చిన్నాల పెద్ద మల్లేష్,రాసాల మహేష్ పాల్గొన్నారు.



# రాఘవేంద్ర కాలనీ దేవి నవరాత్రి ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**పట్టణంలోని పలు అమ్మవారి మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేసిన అంజయ్య యాదవ్**

**అమ్మవారి కృపతో రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు వెల్లడి**

**వావిలాల సుజీవన్ తో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అంజయ్య యాదవ్**

**అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**






**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 26:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గాదేవి అమ్మవారిని ఆరాధిస్తే ధైర్యం, శాంతితో పాటు సకల శుభాలు కలుగుతాయని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం రాత్రి పట్టణంలోని రాఘవేంద్ర కాలనీ వావిలాల సుజీవన్ ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు తీర్థం ప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వావిలాల సుజీవన్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ. అమ్మవారి కృప దయతో తెలంగాణ రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణ సాంస్కృతికి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ ఉత్సవాలని చెప్పారు. మహిళలను శక్తి స్వరూపణలుగా భావిస్తూ, అత్యంత గౌరవాన్ని ఇస్తూ దైవభక్తితో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం మన తెలంగాణ ప్రజల ప్రత్యేకత అని చెప్పారు. ఊరురా జరిగే బతుకమ్మ ఉత్సవాలు ప్రజల్లో ఐక్యతను చాటుతాయని, తెలంగాణ మహిళల కళా సంస్కృతికి ప్రతికగా నిలుస్తుందని చెప్పారు. అదేవిధంగా చెడు మీద మంచి విజయం సాధిస్తుందనే విషయాన్ని సమాజానికి తెలిపే గొప్ప ఆధ్యాత్మిక ఉత్సవాలు శరన్నవరాత్రి ఉత్సవాలుగా చెప్పుకోవచ్చని, అమ్మవారి దయతో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం అభినందనీయమని కొనియాడారు.అన్నదానంలో పాల్గొని భక్తులకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ కౌన్సిలర్లు బచ్చలి నరసింహా, కానుగు ఆనంతయ్య, ఈశ్వర్ రాజు, జూపల్లి శంకర్ నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, సుజీవన్, సుధీర్, నందిగామ శ్రీనివాస్, దామోదర్, రాయికల్ శ్రీను తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# గుంతలు పడిన రోడ్డును చరవాణి ద్వారా తెలిపి బాగుచేయించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని రైల్వేగేట్ దగ్గర రోడ్డు గుంతలు ఉన్నది చూసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య ఆ యొక్క రోడ్డు గురించి అధికారులకు చరవాణిలో చేరవేసి వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరడం జరిగింది.శుక్రవారం రోజు సాయంత్రం ఆ యొక్క రోడ్డు మరమ్మత్తులు పనులు జరుగుతున్నాయి.ఇది చూసిన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మెల్యే ఐలయ్య కు కృతజ్ఞతలు చెప్పడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఎ ఎజాస్,ఎగ్గిడి శ్రీశైలం,శిఖలం శ్రీనివాస్,7వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాసుల భాస్కర్,జట సిద్ధులు,ఆలేటి పాండు, తదితరులు పాల్గొన్నారు.

# శుక్రవారం లక్ష్మీ దేవి రూపంలో దర్శన మిచ్చిన దుర్గా దేవి

**మహిళలకు ప్రత్యేకంగా కుంకుమ పూజ**

**50 మంది మహిళలు కుంకుమార్చనలో పాల్గొన్నారు**

**అర్చకులు పద్మయా చారి**



**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్. 26:** మండలకేంద్రంలో గ్రామస్థుల సహాయ సహకారాలతో గ్రామంలోని పాత ఎస్ బీ ఐ బ్యాంకు వీధిలో లిటిల్ అండ్ యంగ్ డైనమిక్ యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడుతున్నాయి. అందులో భాగంగానే శుక్రవారం అమ్మవారిని లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు దాసరోజు పద్మయా చారి ఆధ్వర్యంలోమహిళలకు ప్రత్యేకంగా పూజలు శుక్రవారం సాయంత్రం ఏడు గంటల నుండి కుంకుమ పూజ జరిపించారు. ఈ కార్యక్రమంలో భవాని మాల ధరించిన భక్తులతోపాటు ఇతర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న భక్తులకు ఎల్ వై డి యూత్ సభ్యులు దాసరోజు నవీన్ కుమార్, రేఖ విజయ్, అనిల్, యసారపు సాయి, గిరి చరణ్, అరవిందస్వామి, తరుణ్, వినయ్, వెంకటేష్ శివ వినయ్ చరణ్ సజయ్ విజయ్ మణి తదితరులు తీర్ధ ప్రసాదాలు అందించారు.

# యాంగ్ ఛాంపియన్ అవార్డు గ్రహిత 3టీవీ సీఈఓ,సామాజిక వేత్త కడమంచి చెన్నయ్య

**హర్యానాలో అవార్డును అందుకున్న జడ్చర్ల నియోజకవర్గం వాసి**





**తొలి అక్షరం/జడ్చర్ల,సెప్టెంబర్ 26:** సామాజిక వేత్తగా, జర్నలిస్టు గా విశిష్టత సేవలను అందించినందుకు గాను జడ్చర్ల నియోజకవర్గం కడమంచి చెన్నయ్య కు నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఆఫ్ ఆర్టిస్ట్ అండ్ ఆక్టివిస్ట్ సంస్థ వారు హర్యానా లో యంగ్ ఛాంపియన్ అవార్డును ప్రదానం చేశారు.ఈ అవార్డు సమాజంలో మరింత బాధ్యత పెంచిందని ఆశ భావం వ్యక్తం చేశారు.నా సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు.జడ్చర్ల నియోజకవర్గం కడమంచి చెన్నయ్యకు 'యంగ్ ఛాంపియన్ అవార్డు' సామాజిక సేవలకు గుర్తింపుసామాజిక కార్యకర్తగా, ప్రముఖ జర్నలిస్టుగా తన అసాధారణ సేవలతో సమాజాన్ని ప్రభావితం చేసిన జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన కడమంచి చెన్నయ్యకు హర్యానాలో జరిగిన ఘన వేడుకల్లో 'యంగ్ ఛాంపియన్ అవార్డు' ప్రదానం చేయబడింది. ఈ గొప్ప గౌరవాన్ని నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఆఫ్ ఆర్టిస్ట్ అండ్ ఆక్టివిస్ట్ సంస్థ వారు అందజేశారు. ఈ సంస్థ దేశవ్యాప్తంగా కళాకారులు, సామాజిక కార్యకర్తల సేవలను గుర్తించి, ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా పనిచేస్తుంది.కడమంచి చెన్నయ్య తన జీవితాన్ని సామాజిక న్యాయం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అంకితం చేశారు. జడ్చర్ల ప్రాంతంలో గ్రామీణ విద్యార్థులకు విద్యా అవకాశాలు, మహిళల సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాల ద్వారా వేలాది మందికి ఆదర్శంగా నిలిచారు. జర్నలిస్టుగా, స్థానిక సమస్యలను ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లి, పాలకుల దృష్టిని ఆకర్షించారు. ఈ సేవలను గుర్తించి నేషనల్ ఇంటి గ్రేటెడ్ ఆఫ్ ఆర్టిస్ట్ అండ్ యాక్టివిటీ సంస్థ, ఈ అవార్డును ఎంపిక చేసింది. హర్యానాలోని జరిగిన ఈ వేడుకకు దేశవ్యాప్తంగా వచ్చిన కళాకారులు, కార్యకర్తలు, గణ్యులు హాజరయ్యారు.అవార్డు పొందిన తర్వాత మాట్లాడిన చెన్నయ్య మాటలు హృదయస్పర్శకంగా ఉన్నాయి. ఈ అవార్డు నాకు వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు, సమాజ సేవలకు ఒక గుర్తింపు. ఇది నా బాధ్యతలను మరింత పెంచింది. జడ్చర్ల నియోజకవర్గం, తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు నేను కట్టుబడి ఉంటాను.యువతను ప్రోత్సహించడం, సామాజిక మార్పులకు కృషి చేయడం ఇవి నా భవిష్యత్ లక్ష్యాలు అని ధీమాగా ప్రకటించారు. ఈ అవార్డు ఆయన సేవలకు కొత్త ఊపిరి పోస్తుందని, మరిన్ని కార్యక్రమాలకు పునాది వేస్తుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...కడమంచి చెన్నయ్య లాంటి యువ కార్యకర్తలు సమాజానికి నిజమైన ఆదర్శం. ఈ 'యంగ్ ఛాంపియన్ అవార్డు' ద్వారా మేము దేశవ్యాప్తంగా విశిష్టత సేవలను అందించిన వారిని గుర్తించాం. ఈ వేడుకల్లో కళా కార్యక్రమాలు, సామాజిక చర్చలు కూడా జరిగి, భవిష్యత్ కార్యక్రమాలకు మార్గదర్శకత్వం అందించాయి.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన యోధురాలు చాకలి ఐలమ్మ

**• చాకలి ఐలమ్మ జయంతి సందర్బంగా నీవాళులు • నీవాళులు అర్పించిన ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి • భారత రాష్ట్ర సమితి నాయకులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 26:** చాకలి ఐలమ్మ భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనితని,ఆమె తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన కమ్యూనిస్ట్ యోధురాలని,ఆధిపత్య వర్గాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి, తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడింది.ఆమె పోరాటం సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిందని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్బంగా సింగిల్ విండో డైరెక్టర్ నందిగామ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతికి వేడుకలకు ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి నీవాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు శ్రీనివాస్ గౌడ్,చెట్ల పావని నర్సిములు,రేటికల్ మీనానందీశ్వర్,మానస యాదగిరి,బీ ఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్,సుజీవన్,నక్కల వెంకటేష్ గౌడ్,రఘు,పి రమేష్,సి రమేష్,దినేష్ సాగర్,శివ తదితరులు చాకలి ఐలమ్మ కు నీవాళులు అర్పించారు.

# పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతి

**• జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన శ్రీధర్ వర్మ**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 26:** తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అధికార ప్రతినిధి శ్రీధర్ వర్మ, ఎన్ఎంఆర్ కాంసెన్సీ ఇంచార్జ్ మంగ అశోక్ ఆధ్వర్యంలో పెత్తందారుల గుండెల్లో రైలు పరిగెత్తించిన వీర వనిత చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ, ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాలకు జనాలకు గుండె ధైర్యం ఇచ్చిన మహనీయురాలు, నేనున్నానని ప్రతి ఒక్కరిని సంఘటితం చేసి స్వేచ్ఛ సమానత్వం ఒక స్ఫూర్తిని ప్రజల్లో నింపారు ప్రతి ఒక్కరినీ చైతన్యపరిచారు. వీర వనిత పోరాట యోధురాలు బడుగు బలహీన వర్గాలలో ధైర్యం నింపిన మహా పరాక్రమవంతురాలు, దొరల పాలనకు ఒక్కతే ఎదురోడ్డి దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలి , ఎర్ర జెండా చేత పూని భూస్వాములకు ఎదురు తిరిగి రోకలి చేతబట్టి గుండాలను తరిమి కొట్టిన ధైర్య వీర వనిత చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని మనం ముందడుగు వేసి ప్రస్తుత తరుణంలో మన హక్కులను సాధించుకోవాలని అన్నారు. చాకలి ఐలమ్మ మనందరికీ స్ఫూర్తిదాయకం అని శ్రీధర్ వర్మ అన్నారు.

# గ్రూపులో అసిస్టెంట్ ట్రెజరీ అధికారికంగా ఎంపికైన శశికుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోదుగుకుంట గ్రామానికి చెందిన సోలిపురం మల్లారెడ్డి కుమారుడు గ్రూపులో అసిస్టెంట్ ట్రెజరీ అధికారిగా ఎంపికైన శశి కుమార్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన తాజామాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేంద్ర గుప్తా. ఆయన మాట్లాడుతూ సోలిపురం మల్లారెడ్డి కుమారుడు సాధారణ రైతు,మల్లారెడ్డి పేరు ప్రతిష్టలు, నిలుపుతూ కృషి పట్టుదలతో గ్రూపుల్లో అసిస్టెంట్ ట్రెజరీ అధికారిగా ఎన్నికైనందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## చాకలి ఐలమ్మ విగ్రహనికీ నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 26:** యాదాద్రి ఆలేరు పట్టణంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.

# యూనిటీ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే శుక్రవారం ఘనంగా నిర్వహించారు.కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో జరుగుతున్న పలు మార్పులు మరియు ఉపాధి అవకాశాల గురించి తెలిపారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ ప్రసంగ ఉపన్యాసం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పి గోవర్ధన్ రెడ్డి,సోమచంద్రుడు పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సరిత,ఏవో సునీత రెడ్డి,ఎండి ఇస్మాయిల్, మఅనిత,నాగరాజు, క్రాంతి, అమర్నాథ్,సౌజన్య,శ్రీలత, అమూల్య,సుజాత, రమేష్,మౌనిక,అహ్మద్,అఖిల్,శ్వేత,పారిజాత,మహేష్,బాలరాజు ,శైలజ,ఉమా,రవీందర్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమహాలక్ష్మీదేవిగా ఐదవ రోజు దర్శనం ఇచ్చిన అమ్మవారు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం లో శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఐదవ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మీదేవిగా దర్శనం ఇచ్చారు.ఆలయ దర్మకర్త లు ఏనుగు సుగంధిని-సురేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు అంఖిత్ శర్మ భక్తులకు కుంకుమ పూజ జరిపించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ భక్తులు లోడి శంకర్,రోహిణి, మనోహర్ లాల్ ,ఎద్దు మత్యగిరి, కోల లక్ష్మయ్య పాల్గొన్నారు.అమ్మవారి సేవను యువజన సంఘం సభ్యులు గట్టు విశాల్, సూర్య, మహేశ్ ,బండారి సాయి కృష్ణ, లోడి ప్రదీప్ ,ధనరాజ్ ,పవన్ ,లోడి సాయి కుమార్ ,సాయి చరణ్, లోడి వినోద్, లోడి మణికంత, ఎల్మనేటి మత్యగిరి,పాశం మణికంత,శిగ సాయిరాం ,నాతి పవన్ ,కోరె దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.





## చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మసాయిపేట గ్రామంలో చాకలి అయిలమ్మ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ ఎమెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు డిసిసిబి చైర్మన్ టెస్కబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## భారీగా నల్లబెల్లం పట్టివేత

**ట్రాలీ, ద్విచక్ర వాహనం స్వాధీనం**

**ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు: ఎస్సై రమేష్ బాబు**



**తొలి అక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 26:** నెల్లికుదురు మండల పోలీసులు భారీగా నల్ల బెల్లాన్ని పట్టుకున్నారు. శుక్రవారం పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో మేచరాజుపల్లి గ్రామ శివారు వద్ద అనుమానాస్పదంగా ప్రయాణిస్తున్న ట్రాలీని తనిఖీ చేయగా అందులో ఉన్న 60 బస్తాల్లో సుమారు 30 క్వింటాళ్ల నల్లబెల్లం, 2 బస్తాల పటికను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అలాగే ట్రాలీ ఆటో, బైక్ ను స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు ఎవరైనా అక్రమంగా నల్ల బెల్లం పట్టిక గుడుంబా అమ్మితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో పలు కుటుంబాలను శుక్రవారం రోజు పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎస్డి సలీం మాతృమూర్తి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బల్ల లలిత భర్త మరణించగా వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, కాచారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి,నాయకులు కొండం నర్సిరెడ్డి, సుంచు మల్లయ్య,దుంపల దేశాయిరెడ్డి,అన్ రెడ్డి మల్లారెడ్డి, ఇప్ప సుభాష్,నర్సిరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నారం గ్రామంలో ఐదవరోజు శ్రీమహాలక్ష్మి దేవిగా పూజలందుకున్న అమ్మవారు : కొండూరు శంకర్ భవాని

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 26:** రామన్నపేట మండలం ఎన్నారం గ్రామంలో ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి పూజలు అందుకున్న అమ్మవారు దుర్గ భవాని ఉత్సవ కమిటీ తరపున కొండూరు శంకర్ భవాని సారధ్యంలో అమ్మవారు విశేషంగా పూజలందుకున్నారు ఈ పూజా కార్యక్రమంలో నా దారపు ఉప్పలయ్య దంపతులు భవానీలు రమ్య వైష్ణవి వసంత మాధవి శ్రీనివాస్ కమిటీ సభ్యులు పరమేష్ నరేష్ సురేష్ భక్తులు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు



## ఇద్దరు ప్రాపర్టీ దొంగల అరెస్టు రిమాండ్‌కు తరలింపు

# మూడు రోజుల్లో కేసును చేదించిన పోలీసులు

- ఐదు తులాల బంగారం 1,40,000 నగదు స్వాధీనం
- సీఐ గణేష్, ఎస్సై సురేష్ లను అభినందించిన తొర్రూర్ డీఎస్పీ కృష్ణ కిషోర్

**తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్ 26:** శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి కృష్ణ కిషోర్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన గుగులోతు రామారావు తండ్రి బిరియా గ్రామం నరసాపురం బంజర తన ఇంట్లో దాచిన 233 వేల రూపాయలు గుర్తుతెలియని దొంగిలించినారని దానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. తేదీ 29 2025 రోజున రామన్నగూడెం గ్రామానికి చెందిన గుడిశాల రమేష్ తండ్రి వెంకటయ్య అను అతను తన ఇంట్లో ఒక బంగారు నల్లపూసల గొలుసు మూడు తులాలు రెండు ఒక జత బంగారు చెవి కమ్మలు రెండు బంగారు రింగులు 5000 రూపాయలు నగదు గుర్తుతెలియని వ్యక్తులు ఎవరూ లేని సమయంలో దొంగిలించినారని ఫిర్యాదు చేయడం జరిగింది. నరసింహుల పేట మండల విద్యుత్ శాఖ ఏఈ రామావత్ పాండు 23 9 2025 రోజున రాత్రి 11 గంటల సమయంలో ఆపరేటర్ గా పనిచేస్తున్న వారిని డ్యూటీలో ఉండగా ప్రతినిధి తండాకు



చెందిన గూగుల్ సాగర్ కారులో వచ్చి సబ్ స్టేషన్ లోకి అక్రమంగా ప్రవేశించి తన ఇంటికి కరెంటు లైన్ ఎందుకు కట్ చేసినారని తనకు కరెంటు లేకపోతే మిగతా మండలం మొత్తం కూడా కరెంటు ఉండకూడదని సబ్ స్టేషన్ బందు చేయమని హల్చల్ చేసి విధులకు ఆటంకం కల్పించారని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. దానిపై కేసు నమోదు చేసిన నర్సింహులపేట సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ వారి సిబ్బంది వాహనాలు తనిఖీ చేయుచుండగా గుగులో సాగర్ మరియు గొడిశాల దేవేందర్ రామన్నగూడెం గ్రామం ఇరువురు కారులో వెళుతూ గ్రామంలోని అంబేద్కర్ సెంటర్ నుండి వెళుతుండగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా ఇద్దరు నిధితులు తాము చేసిన దొంగతనాలను ఒప్పుకోవడం జరిగింది అంతేకాక గొడిశాల రమేష్ తో గల పాత కక్షలు దృష్టిలో ఉంచుకొని గతంలో అతని



చంపాలని ఉద్దేశంతో అతని వ్యవసాయ భూమి వద్ద కరెంటు మోటార్కు కరెంటు షాక్కు పెట్టినట్టు కూడా ఒప్పుకోవడం జరిగింది అని డిఎస్పి కృష్ణ కిషోర్ తెలిపారు. నిందితులు గూగుల్ సాగర్ గుడిశాల దేవేందర్ ల నుండి ఒక బంగారు నల్లపూసల గొలుసు 30 గ్రాములు ఒక జత బంగారు చెవి కమ్మలు 10 గ్రాములు రెండు బంగారపు రింగులు 10 గ్రాములు ఇట్టి మొత్తం ప్రాపర్టీ విలువ ఐదు లక్షల రూపాయలు నెట్ కాష్ 1,40,000 రికవరీ చేయడం జరిగింది. మూడు మొబైల్ ఫోన్లు ఒక స్విట్ బిజీ కంపెనీ కారు టీజీ జీరో నైన్ సి8589 పెట్రోల్ తో గల ఒక బాటిల్ ఇట్టి కేసులో నిందుతులను పట్టుకోవడంతోపాటు ప్రతిభ కనబరిచిన తొర్రూర్ సిఐ గణేష్, నరసింహులపేట ఎస్సై సురేష్ లను డిఎస్పి అభినందించడం జరిగింది. రివార్డుల నిమిత్తం పై అధికారులకు నివేదిక పంపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంట సిఐ గణేష్ ఎస్సై సురేష్ హెడ్ కానిస్టేబుల్ బాలాజీ కానిస్టేబుళ్లు బాలాజీ తో పాటు కానిస్టేబుళ్లు రవికుమార్, చంద్రయ్య. లక్ష్మణ్, తిరుమలేష్, రమేష్, చంద్రయ్య టి.రమేష్, మమత, ఉష, జోగేందర్ సింగ్, అజిత్, ప్రవీణ్, కుమార్, నయీమ్ పాషా తదితరులు ఉన్నారు.

# పాసిజం ముసుగులో భారత ప్రభుత్వం ముందుకు దూసుకు పోతుంది

**తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య**

**దేశ భౌవిషత్తు మార్చేది యువకులే న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య**

**విజయవంతంగా ముగిసిన పివైఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 26:** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో రెండోవ రోజు జరిగిన రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులలో మతం ఫాసిజం అనే అంశంపై తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అమెరికన్ సామ్రాజ్యవాదం పేద దేశాలపై ఆధిపత్యం చేలాయిస్తుంది అని ఇటువంటి అమెరికాకి భారత ప్రభుత్వం నరేంద్ర మోడీ స్వాగతం పలుకుతున్నారు. భారత ప్రభుత్వం సిగ్గుపడాల్సిన పరిస్థితి వచ్చిందని,ఒక పక్క రష్యా దేశం ఉక్రెయిన్ పై దాడులను కొనసాగిస్తుందన్నా,పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహెూమాన్ని సృష్టిస్తుందన్నా,గాజా నగరాన్ని స్మశానం చేసినా నోరు విప్పని మోడీ సామ్రాజ్యవాదుల మధ్య ఆధిపత్యం ప్రపంచ యుద్ధాలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. దీనిని ఖండించాల్సిన భారత ప్రభుత్వం కనీసం మాట్లాడలేని స్థితిలో ఉందన్నారు. భారతదేశంలో అనేక రకాల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతూ ప్రజల జీవనవిధానంకి భారమైపోతుందన్నారు. ప్రజల మధ్య అసమానతలు పెరిగి




సమాజం దోపిడీకి గురవుతుందన్నారని,పాలిస్తున్న పాలకులు మతోన్మాదం ముసుగులో ఆర్ఎస్ఎస్ భావజాలంతో ప్రజలను భ్రమలో ఉంచారన్నారు.ముస్లిం మైనారిటీలపైన, కమ్యూనిస్టులపైన, హేతువాదులపైన మతోన్మాద బిజెపి ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందన్నారు. ప్రజలను చంపేస్తామంటూ నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారన్నారని దేశంలో ఆవు పెడకి ఇచ్చిన విలువ చిన్న పిల్లలకు పౌష్టికహారానికి నిధులు కల్పించటం లేదని రోజుకి 131 మంది ఆకలి పోరాటంలో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆకలితో అలమటిస్తున్న వారిని పట్టించుకోకుండా ట్రంపుకి స్వాగతం పలకడం సిగ్గుచేటుగా ఉన్నదని ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మరో పోరాటానికి యువకులు సిద్ధం కావాలని యువకులకు పిలుపునిచ్చారు. న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని యువకులను మోసం చేశారని దాదాపు 11 సంవత్సరాలు అధికారం చేపట్టి 22 కోట్ల ఉద్యోగాలు ఇచ్చి ఉండాలి కానీ ఇవ్వకుండా యువకులను మతం పేరుతోనే వివిధ పథకాల పేరుతోనే తప్పు దోవా పట్టించారని వారు అన్నారు. రాష్ట్రంలో కూడా అదే పరిస్థితి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మాట మార్చినారుఅని, ఉద్యోగ భృతి, ఉద్యోగ కేలండర్ ప్రకటించకుండా కల్లబొల్లి మాటలతో పబ్బం గడుపుతున్నాయని పాలకుల విధానాలు మాత్రం మార్చుకోలేదని వారు అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి మాదకదుర్గాలు విపరీతంగా రాజ్యమేలుతున్నాయని రోజు రోజుకు బెల్ట్ షాపులు ఎక్కువై వాటిని నియంత్రించాల్సిన పాలకులు వైన్స్ టెండర్ల పేరుతో రాష్ట్రంలో వైన్స్ షాపులకు టెండర్లు 2 సంవత్సరాలకు ఒకసారి తూచా తప్పకుండా పిలుస్తుందని విపరీతంగా వైన్స్ షాపులు పెంచి యువకులు, ప్రజలను చెడు వ్యసనాలకు బానిసలుగా చేస్తుంది అని ఇటువంటి తరుణంలో యువజన సంగంగా పోరాటాలు చెయ్యాలని యువకులను ఉత్తేజపరిచే విదంగా మాట్లాడుతూ ప్రగతిశీల యువజన సంఘం యువతను చైతన్యవంతులను చేసి యువజన పోరాటాలను నిర్మించాలని భారతదేశంలో యువజన పోరాటాలు అవసరం అన్నారు.యువకులు రాజకీయంగా చైతన్యవంతులై సమాజంలో జరుగుతున్న అసమానతలపై,దోపిడీలపై ఉద్యమించాలని దోపిడి,అవినీతి లేని సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అవ్వాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మోకాళ్ళ రమేష్,కోలా లక్ష్మీనారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమాల గొర్రెపాటి రమేష్,వనమాల సత్యం,రాష్ట్ర సహాయ కార్యదర్శులు బేజాడి కుమార్,పర్శిక రవి,ఎం సిద్దేశ్వర్, రాష్ట్ర కోశాధికారి ధరావత్ రవి, జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య,రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రవి,మోతిలాల్,బి వి చారి, సిద్దులు,సిద్దేశ్వర్,ఉమాశంకర్, మనోహర్,చింతా నరసింహారావు, ఆరుమూళ్ళ తిరుపతి,బట్టు చైతన్య,వెంకటస్వామి,ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కులగూడ గ్రామంలో నల్ల చెరువు అలుగు పారాయి, వాగులు పొంగి పొర్లాయి





- గ్రామపంచాయతీ రైతులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు

**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 26:** నందిగామ మండలం, మోత్కులగూడ గ్రామపంచాయతీ లోని చారిత్రాత్మక అధిక వర్షం వలన నల్ల చెరువు అలుగు పారాయి, గ్రామస్తుల హృదయాలను ఆనందంతో నింపింది. గత కొన్ని వారాలుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఈ చెరువు నిండుకుండలా మారి, చుట్టుపక్కల పచ్చని పొలాలను సమృద్ధిగా తడమగల స్థితిలో ఉంది. ఈ అద్భుత దృశ్యం రైతులలో హర్షాన్ని, ప్రకృతి ప్రియులలో ఆనందాన్ని నింపుతోంది.మోత్కులగూడ గ్రామలో ఈ చెరువు నిండడం మా గ్రామానికి పెద్ద వరం. ఈ ఏడాది పంటలు సమృద్ధిగా పండుతాయని ఆశిస్తున్నాం,అని స్థానిక రైతులు ఆనందంగా తెలిపారు.స్థానిక రైతులు వరి, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేస్తారు, మరియు నల్ల చెరువు నీరు వారి జీవనోపాధికి కీలకం. గత కొన్ని సంవత్సరాలుగా వర్షాభావం కారణంగా చెరువు ఎండిపోయి, రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కానీ ఈ సంవత్సరం వర్షాలు దయతో, చెరువు మాత్రమే కాకుండా భూగర్భ



జలాలు కూడా పుష్కలంగా నిండాయి, దీనితో బావులు, చేతి పంపులు కూడా పునరుజ్జీవనం పొందాయి. **చెరువు చుట్టూ అద్భుత దృశ్యాలు** నల్ల చెరువు ఉప్పొంగడంతో గ్రామం ప్రకృతి సౌందర్యంతో మెరిసిపోతోంది. చెరువు అంచులలో తామరలు, కలువలు విరగబూయడంతో పాటు, కొంగలు, బాతులు, హంసలు వంటి పక్షులు సందడి చేస్తున్నాయి. సాయంత్రం సమయంలో సూర్యాస్తమయ దృశ్యాలు నల్ల చెరువు నీటిలో ప్రతిబింబిస్తూ, గ్రామస్తులకు, సందర్శకులకు కనువిందు చేస్తున్నాయి. "ఈ దృశ్యం చూస్తే మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఇది మా గ్రామానికి స్వర్గం లాంటిది," అని స్థానిక యువకులు అన్నారు. గ్రామస్తులు ఈ అందమైన దృశ్యాలను ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పంచుకుంటున గ్రామ యువకులు తెపారు. అదేవిధంగా గ్రామ పెద్దలు కట్ట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు సంప్రదాయం, భక్తి చెరువు నీటితో నిండడంతో, గ్రామస్తులు తమ కృతజ్ఞతను తెలియజేసేందుకు కట్ట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మైసమ్మ తల్లి ఈ గ్రామంలో కులదైవంగా ఆరాధించబడుతుంది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు అందరూ ఒకచోట చేరి, దేవతకు పూలమాలలు, కొబ్బరికాయలు, నైవేద్యం సమర్పించారు. ఈ చెరువు నిండింది. ఈ సంవత్సరం మా పంటలు సురక్షితంగా ఉండాలని, వర్షాలు మరింత కురవాలని కోరారు. ఈ పూజలు గ్రామీణ సంప్రదాయాలను, ప్రకృతితో గ్రామస్తుల అనుబంధాన్ని ప్రతిబింబిస్తాయి. **భవిష్యత్తు సవాళ్లు, అవకాశాలు** నల్ల చెరువు ఉప్పొంగడం రైతులకు ఆనందకరమైన విషయం అయినప్పటికీ, కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. చెరువు కట్టలు పాతబడి, బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. "ప్రభుత్వం ఈ చెరువును ఆధునీకరిస్తే, రైతులకు మరింత లాభం చేకూరుతుంది. అని గ్రామ పంచాయతీ మాజీ సర్పంచి సూచించారు.నల్ల చెరువు ఉప్పొంగడం మోత్కులగూడ గ్రామానికి కేవలం నీటి సమృద్ధి మాత్రమే కాదు, రైతుల ఆశలకు, గ్రామస్తుల ఆనందానికి, ప్రకృతి సౌందర్యానికి చిహ్నం. ఈ సంఘటన గ్రామీణ జీవన విధానాన్ని, సంప్రదాయాలను, ప్రకృతితో మమేకమైన జీవనాన్ని మరింత ఉద్ఘాటిస్తోంది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి,గ్రామ పెద్దలు, రైతులు, యువకులు ఆనందం వ్యక్తం చేశారు.

# భవానీ మాత కరుణాకటాక్షాలు ఎల్లపుడు తోడుండాలి: ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

**అంబాభవాని మాత ఆలయంలో అమ్మవారికి అభిషేకం**

**అభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు**





తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 26: భవానీ మాత కరుణాకటాక్షాలు ఆశీర్వాదాలు భక్తులపై ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం ఎల్లికట్ట గ్రామంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా అంబా భవాని మాత ఆలయంలో అమ్మవారికి నిర్వహించిన అభిషేకంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ భవాని మాత ఆలయంలో నిర్వహించిన అభిషేకంలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకమని అమ్మవారిని పూజిస్తే మానసిక ప్రశాంతత, భద్రత లభిస్తాయని మన విశ్వాసమని అమ్మవారి సంపూర్ణ అనుగ్రహం అందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముత్యాల రాజు, మాజీ ఆలయ చైర్మన్ గుల్లే కృష్ణయ్య, మాజీ సర్పంచులు ముదిగొండ సాయిప్రసాద్ యాదవ్, అచ్చ గారి యాదయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శేరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కావలి శ్రీశైలం, రాధా క్రిష్ణ, గ్రామ అధ్యక్షుడు రామస్వామి, శేరి పరమేశ్వర్ రెడ్డి, బోయినపల్లి అశోక్ గౌడ్ ముదిగొండ సంజీవయ్య, ఆర్ల యాదయ్య, మేడిపల్లి యాదయ్య, బద్దుల నర్సింలు, బద్దుల సురేష్, బైరమోని మల్లేష్, రాజు, గడ్డమీది శ్రీను, సట్లపల్లి శ్రీను తదితరులు పాల్గోడం జరిగింది.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్ ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**


**హాజరైన కాంగ్రెస్ నేతలు, రజక సంఘం నాయకులు**



తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 26: చాకలి ఐలమ్మ పోరాటం కేవలం వ్యక్తిగత పోరాటం కాదని, అది నిజాం పాలన, దొరల పెత్తనంపై తెలంగాణ సమాజం చేసిన సబ్బండ వర్గాల తిరుగుబాటుకు ప్రతీక అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిన వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా షాద్ నగర్‌లో ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం షాద్ నగర్ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐలమ్మ చూపిన ధైర్యం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను, అందులో ఐలమ్మ వంటి వీరవనితల పాత్రను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, కుల సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షం గళం విప్పితేనే ప్రజల సమస్యలు తీరుతాయి

**● ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ● మంత్రి శ్రీధర్ బాబు ద్వార జర్నలిస్టుల కలలు నెరవే రుతాయని విశ్వాసం ఉంది ● ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి స్పష్టం**






తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 26: ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తూ సమాజ వికాసం కోసం ఆహర్నిషలు శ్రమిస్తున్న జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిదని. ఉమ్మడి మహబూబ్న గర్ ఎమ్మెల్సీ ఎన్ నవీన్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోశుక్రవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభలకు హాజరైన ఆయన జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. రంగారెడ్డి జిల్లాలో 1140 జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇంటి స్థలాలు, అక్రిడేషన్ కార్డులు ఇతరత్ర సదుపాయాలు రాష్ట్ర డైనమిక్ లీడర్, మంత్రి శ్రీధర్ బాబు ద్వార మీ కలలకు సాకారం అవుతాయని నాకు గట్టి విశ్వాసం ఉందని చమత్కరించ్చారు. ప్రతిపక్షం గళం విప్పితేనే ప్రజల సమస్యలు తీరుతాయని విశ్వసించారు. విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడంలో జర్నలిస్టుల కృషి గర్వించదగినదన్నారు. ప్రధానంగా షాద్నగర్ నియోజకవర్గం జర్నలిస్టుల పాత్ర హర్షించదగ్గదని సభలో పేర్కొనడం హాట్ టాపిక్ గా మారిది.

# ఇద్దరు పిల్లలను హత్య చేసిన తల్లి అరెస్టు

**● మహబూబాబాద్‌లో కలకలం**

**● భర్తపై అనుమానాలు.. ఆవేదనతో అమానుషం**



తొలి అక్షరం/కేసముద్రం సెప్టెంబర్ 26: మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణ పురం గ్రామంలో మానవత్వాన్ని మింగేసిన ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాలతో తీవ్ర ఆవేదనకు గురైన ఓ తల్లి, స్వంతంగా మోసి పెంచిన తన ఇద్దరు చిన్నారులను హత్య చేయడం గ్రామంలో విషాదాన్ని నింపింది. పోలీసుల కథనం ప్రకారం – నారాయణపురం గ్రామానికి చెందిన పందుల శిరీష తన భర్తపై వివాహేతర సంబంధాల అనుమానంతో గత కొంతకాలంగా మనోవేదనకు గురైంది. భర్త తనను పట్టించుకోవడం లేదనే కారణంతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. అయితే తాను చనిపోతే పిల్లలు అనాథలుగా మారతారనే ఆలోచనతో వారినీ తనతోపాటు చంపేయాలని ఆమానుష నిర్ణయం తీసుకుంది. దీని ఫలితంగా 2025 జనవరి 15న తన రెండేళ్ల చిన్న కుమారుడు నిహాల్‌ను నీటి సంపులో తోసి మృత్యువాత పడేలా చేసింది. ఆ తరువాత, సెప్టెంబర్ 24న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పెద్ద కుమారుడు మనీష్ కుమార్ (5 ఏళ్లు) మెడకు నైలాన్ దారం చుట్టి ఊపిరాడనివ్వకుండా హత్య చేసింది. మొదట అనుమానాస్పద మృతిగా కేసముద్రం ఎస్ఐ జి. మురళీధర్ రాజ్ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. దర్యాప్తులో నిందితురాలు శిరీష చేసిన నేరాన్ని ఒప్పుకుంది. నిందితురాలను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరుస్తున్నట్లు మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య వెల్లడించారు. ఈ దారుణం గ్రామంలో కలకలం రేపగా, “తల్లి చేతిలో పసిపిల్లల ప్రాణాలు బలికావడం మానవత్వానికే మచ్చ” అంటూ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# దౌర్జన్యాలను ఎదురించిన వీరవనిత ఐలమ్మ

**సాయుధ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలు**

**అసెంబ్లీలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కేశంపేట మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహావిష్కరణ**

**షాద్ నగర్‌లో ఐలమ్మ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే హాజరు**





తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 26: ఏడవ నిజాం నవాబు పాలనలో తెలంగాణ రైతులు ఎదుర్కొన్న దొరల దౌర్జన్యాన్ని, బహుజనులు ఎదుర్కొన్న వివక్షను, మహిళలు ఎదుర్కొన్న అన్యాయాలను ప్రతిఘటించిన చైతన్యజ్యోతి చాకలి ఐలమ్మ అని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ 130 జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం తరఫున అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ గుత్తా సుఖేందర్ రెడ్డి కడియం శ్రీహరి మంత్రి వాకిట శ్రీహరి బసవరాజ్ సారయ్య సిరిసిల్ల రాజయ్య తదితరులు హాజరైన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. అక్కడ ఏర్పాటు చేసిన చిత్రపటానికి ఎమ్మెల్యే శంకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆ స్ఫూర్తి నేడు కూడా సామాజిక న్యాయం కోసం, భూహక్కుల కోసం, సమాన హక్కుల కోసం పోరాడే వారికి ప్రేరణనిస్తుందనీ రైతాంగ పోరాటంలో ఐలమ్మ పాత్రను గుర్తించడం ద్వారా మహిళా నాయకత్వాన్ని, అణగారిన వర్గాల పోరాట గాథలను గౌరవించడం అవుతుందనీ అందువల్ల ఐలమ్మ జయంతి తెలంగాణ ప్రజలకు సామాజిక సమానత్వం, రైతాంగ హక్కులు, స్త్రీ శక్తి అనే త్రివేణి సంగమంను గుర్తుచేసే ప్రేరణాత్మక దినోత్సవం అని ఎమ్మెల్యే అన్నారు.

# పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీరవనిత... నిప్పుకణిక చాకలి ఐలమ్మ

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**- చాకలి ఐలమ్మ విగ్రహాన్ని విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు), సెప్టెంబర్26: చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీరవనిత, నిప్పుకణిక మహనీయురాలు అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కొనియాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనిత, నిప్పుకణిక చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. చిలుక నగర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ లో తెలంగాణ మడేలయ్య రజక సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల అణచివేతకు వ్యతిరేకంగా మొట్టమొదటి సారిగా ధైర్యంగా నిలబడి, ఉద్యమానికి నాంది పలికిన గొప్ప పోరాట యోధురాలు ఐలమ్మ అని పేర్కొన్నారు. ఆమె ఆశయాలు, పోరాట పటిమ నేటి తరానికి ఆదర్శనీయం అన్నారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడటంలో ఐలమ్మ పోరాటం ఎంతో స్ఫూర్తిని ఇచ్చిందని అన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి, సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో రజక సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, రజక సంఘం నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 26: రామన్నపేట మండల రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షులు కొండూరు శంకర్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర రజక సంఘం కమిటీ సభ్యులు ఆనగంటి స్వామి జిల్లా రజక సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య మండల కమిటీ సభ్యులు ఫోన్న ఉప్పలయ్య నడిగోటి రమేష్ పట్టణ అధ్యక్షులు మాంద్ర లింగయ్య వివిధగ్రామాల రజక సంఘాల అధ్యక్షులు నడిగోటి పాండు పొట్ల చెరువు శంకరయ్య గుండెపురి యాదయ్య ఎలిమినేటి యాదయ్య పొట్లచెరు నాగయ్య దామనూరి నరసింహ పాల్గొన్నారు

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 26: రామన్నపేట మండల పరిషత్ కార్యాలయం నందు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించడం అయింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీఓ ఆవుల. రాములు ఏపీవో, వెంకన్న సీనియర్ అసిస్టెంట్, ఉపాధి హామీ పథకం సిబ్బంది, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వీరవనిత స్వర్గీయ చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**- రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్**




తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 26: రామన్నపేట తాసిల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇడెం రాధా శ్రీనివాస్ దంపతులు

తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 26: దుర్గాదేవి శరన్నవరాత్రిలో భాగంగా వెల్లంకిలోని శివాలయం వద్ద మహాలక్ష్మీ అవతారంలో వెలసిన అమ్మవారికి ధనలక్ష్మీ పూజ అంగరంగ వైభవంగా దూలం గోపాల్, సతీమణి జ్యోతి నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి సతీ సమేతంగా హాజరైన ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ అధ్యక్షులు ఉపాధ్యక్షురాలు ఇడెం రాధా శ్రీనివాస్ అమ్మవారని దర్శించుకొని, అమ్మవారికి ధనలక్ష్మీ మాలను అమ్మవారికి ప్రత్యేక చీరకి సంబంధించిన 100/- టోకెన్లకు 5,100/- రూపాయలు చెల్లించి తీసుకోవడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో తాటిపాముల శేఖర్ గౌడ్ అయిటిపాముల పెద్దులు , గంజి భాస్కర్-భార్గవి, గుర్రం మహేష్, దుర్గాదేవి ఉత్సవ కమిటీ అధ్యక్షులు వనం ఉపేందర్, శివాలయ పంతులు విద్యాసాగర్ శర్మ అందరు భవానీలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావడం జరిగింది.



# రౌడీ హీరో రెండు పడవల ప్రయాణం



టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండకు ఈ మధ్య ఏం చేసినా పెద్దగా కలిసిరావడం లేదు. ఏ సినిమాకు ఆ సినిమా కోసం విజయ్ కష్టపడుతూనే ఉన్నప్పటికీ అతనికి సక్సెస్ మాత్రం దరి చేరడం లేదు. ఫ్యామిలీ స్టార్ సినిమా తర్వాత ఎన్నో అంచనాలు పెట్టుకుని చేసిన కింగ్‌డమ్ సినిమా కూడా అతనికి తీవ్ర నిరాశనే మిగిల్చింది. కింగ్‌డమ్ మూవీతో విజయ్ సాలిడ్ హిట్ అందుకుని కంబ్యాక్ ఇస్తాడని అంతా అనుకున్నారు.కానీ కింగ్‌డమ్ సినిమా కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవడంతో విజయ్ ఆశలన్నింటినీ తన తర్వాతి సినిమాపైనే పెట్టుకున్నారు. కింగ్‌డమ్ తర్వాత విజయ్, రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. విజయ్ హీరోగా నటించిన ట్యాక్సీవాలా మూవీతో డైరెక్టర్ గా పరిచయమైన రాహుల్, ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్ తో మరో హిట్ ను అందుకున్నారు.ఇప్పుడు రాహుల్ మూడో సినిమాను విజయ్ దేవరకండ హీరోగానే చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమా ఇప్పటికే సెట్స్ పైకి వెళ్లి ఓ షెడ్యూల్ ను పూర్తి చేసుకోగా, ఇప్పుడు ఈ మూవీ రెండో షెడ్యూల్ కు రెడీ అవుతుంది. విజయ్ కెరీర్లో 14వ సినిమాగా తెరకెక్కనున్న ఈ మూవీ సెకండ్ షెడ్యూల్ ఈ నెలాఖరు నుంచి లేదా అక్టోబర్ మొదటి వారం నుంచి హైదరాబాద్ లో వేసిన స్పెషల్ సెట్ లో మొదలవనున్నట్టు సమాచారం.వీడీ14లో రష్మిక మందన్నా హీరోయిన్ గా నటిస్తుండగా, ఈ మూవీ 1854-78 మధ్య కాలంలో జరిగే కథగా తెలుస్తోంది. వీడీ14 తో పాటూ విజయ్ మరో సినిమాను కూడా లైన్ లో పెట్టిన సంగతి తెలిసిందే. రాజా వారు రాణి గారు, అశోక వనంలో అర్జున కళ్యాణం ఫేమ్ రవి కిరణ్ కోలా దర్శకత్వంలో విజయ్ ఓ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా ఆ సినిమా అక్టోబర్ 2న లాంచ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. అక్టోబర్ లేదా నవంబర్ నుంచి ఆ సినిమా షూటింగ్ కూడా మొదలవనుందట. అంటే విజయ్ ఈ రెండు సినిమాలనీ సమాంతరంగా పూర్తి చేయాలని ప్లాన్ చేసినట్టున్నారు. మరి ఈ రెండు సినిమాలైనా విజయ్ కు మంచి సక్సెస్ ను అందించి, అతని కెరీర్ ను మలుపు తిప్పుతాయేమో చూడాలి.





## సినీ దర్శకుడు వైవీఎస్ చౌదరికి

# మాతృవియోగం

ప్రముఖ టాలీవుడ్ దర్శకుడు వైవీఎస్ చౌదరి కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తల్లి యలమంచిలి రత్నకుమారి (88) తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె, చికిత్స పొందుతూ కన్నుమూశారు. తల్లి మరణంతో వైవీఎస్ చౌదరి తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ఆయనకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు.

ఈ సందర్భంగా తన తల్లితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ వైవీఎస్ చౌదరి సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ పోస్ట్ చేశారు. “పొట్ట కోస్తే అక్షరం ముక్క రాదు అనే సామెతకు మా అమ్మ నిలువెత్తు నిదర్శనం. కానీ, లారీ డ్రైవర్ అయిన మా నాన్నగారి నెల జీతంతోనే తన ముగ్గురు పిల్లలకు పౌష్టికాహారం, చదువులు, వైద్యం, పండుగలు, వేడుకలు వంటి అన్ని అవసరాలను తీర్చిన గొప్ప ఆర్థిక నిపుణురాలు మా అమ్మ” అని ఆయన పేర్కొన్నారు.

“తెల్లవారుజామునే లేచి, పనిమనిషి సహాయం లేకుండా అన్నీ తానై మమ్మల్ని పెంచడానికి తన జీవితాన్నే అంకితం చేసిన ఆదర్శమూర్తి ఆమె. మా అమ్మకు తెలిసిన లెక్కలు, మమ్మల్ని పెంచిన విధానం ఏ చదువూ నేర్పించలేనిది. అలాంటి గొప్ప వ్యక్తి, ఈ భువి నుంచి సెలవు తీసుకుని స్వర్గంలో ఉన్న మా నాన్నగారిని, అన్నగారిని కలుసుకోవడానికి వెళ్లిపోయారు” అంటూ వైవీఎస్ చౌదరి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆయన పోస్ట్ చూసిన అభిమానులు, శ్రేయోభిలాషులు రత్నకుమారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కామెంట్లు చేస్తున్నారు.

## సంచలన ఫ్రాంచైజీలో

# నేషనల్ క్రష్!



నేషనల్ క్రష్ రష్మికా మందన్నా బాలీవుడ్ లో ఎంత బిజీగా ఉందో చెప్పాల్సిన పనిలేదు. స్టార్ హీరోలే అమ్మడి కోసం వెయిట్ చేస్తున్నారాంటే? నార్త్ లో అమ్మడి డిమాండ్ ఎలా ఉందో అద్దం పడుతుంది. రష్మిక కూడా ఎక్కడా కంగారు పడకుండా ఆచితూచి వ్యవహరిస్తుంది. ఇవాళ్లి నిర్ణయాలే రేపటి భవిష్యత్ గా భావించి సరైన కథలు అయితేనే కమిట్ అవుతుంది. లేదంటే నిర్మొహమాటంగా నో చెబుతుంది. తాను పారితోషికం కోసం పనిచేసే నటిని కాదని నిర్మాతలకు తెలివిగా సంకేతాలు పంపిస్తుంది. తాను ఏ సినిమా కమిట్ అయినా అందులో తప్పని సరిగా స్టార్లు కూడా యాడ్ అయ్యేలా చూసుకుంటుంది. బాలీవుడ్ స్పెషల్ మూవీ: ప్రస్తుతం %-%తామ్మా%-, -%కాక్ టెయిల్ 2 షూటింగ్ లతో బిజీగా ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా సంచలన ఫ్రాంచైజీ %-%దోస్తానా %-% లో హీరోయిన్ గా అమ్మడికి అవకాశం వచ్చినట్లు తెలుస్తోంది. విక్రాంత్ మాస్సే కథానాయకుడిగా కరణ్ జోహార్ ప్రతిష్టాత్మకంగా దోస్తానా 2 ని తెరకెక్కిస్తున్నారు. బాలీవుడ్ లో ఇది ఎంతో ప్రత్యేకమైన ప్రాజెక్ట్ గా హైలైట్ అవుతుంది. తొలుత ఈ సినిమాలో కార్తీక్ ఆర్యన్ ని హీరోగా తీసుకుని అటుపై అతడిని తప్పించి విక్రాంత్ కు అవకాశం ఇచ్చారు. కార్తీక్ ని అనూహ్యంగా కరణ్ తప్పించడం అప్పట్లో పెద్ద సంచలనంగానే మారింది. నిర్మాతను గడువు కోరిన నటి: దీంతో మరోసారి నెపోటిజం అంశం చర్చకొచ్చింది. అలాంటి పరిస్థితుల్లో విక్రాంత్ ఈ ప్రాజెక్ట్ కు హీరోగా ఎంపికయ్యాడు. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఇందులో హీరోయిన్ కోసం రకరకాల పేర్లు పరిశీలించారు కరణ్ అండ్ కో. కానీ ఎవ్వర్నీ ఇంత వరకూ ఫైనల్ చేయలేదు. తాజాగా రష్మిక మందన్నానను కరణ్ అప్రోచ్ అయి విషయం చెప్పినట్లు..అందుకు రష్మిక కూడా సానుకూలంగా స్పందించినట్లు ఆమె సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. తుది నిర్ణయం చెప్పడానికి మాత్రం కొంత గడువు కావాలని కోరిందిట. అందుకు కరణ్ కూడా ఒకే చెప్పినట్లు సమాచారం.


# బాక్సాఫీస్‌కు పూనకాలు

## : ‘ఓజీ’తో పవన్ ఆల్ టైమ్ రికార్డ్



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన తాజా చిత్రం ‘ఓజీ’ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. భారీ అంచనాల మధ్య నిన్న విడుదలైన ఈ సినిమా, తొలిరోజే రికార్డు స్థాయి కలెక్షన్లతో సంచలనం రేపింది. 2025 సంవత్సరంలో ఇప్పటివరకు విడుదలైన చిత్రాల్లో ఇదే అతిపెద్ద ఓపెనర్‌గా నిలిచి, పవన్ స్టార్‌డమ్‌ను మరోసారి రుజువు చేసింది.ట్రేడ్ ట్రాకర్ సాక్నిల్క్ సమాచారం ప్రకారం, ‘ఓజీ’ చిత్రం విడుదలైన మొదటి రోజే దేశీయంగా రూ. 70 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. అంతకుముందు రోజు తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించిన పెయిడ్ ప్రివ్యూల ద్వారా మరో రూ. 20.25 కోట్లు వచ్చాయి. దీంతో ఈ సినిమా మొత్తం వసూళ్లు ఇప్పటికే రూ. 90.25 కోట్లకు చేరాయి. ప్రపంచవ్యాప్తంగా తొలిరోజు కలెక్షన్లు రూ. 150 కోట్ల మార్కును దాటవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రభంజనంతో పవన్ కల్యాణ్ తన గత చిత్రం ‘హరి హర వీరమల్లు’ (తొలిరోజు రూ. 34 కోట్లు) రికార్డును సునాయాసంగా అధిగమించారు.ఈ ఏడాది విడుదలైన ఇతర పెద్ద చిత్రాల రికార్డులను కూడా ‘ఓజీ’ బద్దలు కొట్టింది. రజనీకాంత్ ‘కూలీ’ (రూ. 65 కోట్లు), విక్కీ కౌశల్ ‘ఛావా’ (రూ. 31 కోట్లు), ‘సైయారా’ (రూ. 21.5 కోట్లు) చిత్రాల తొలిరోజు వసూళ్లను ‘ఓజీ’ అధిగమించి అగ్రస్థానంలో నిలిచింది.సుజీత్ దర్శకత్వంలో డి.వి.వి. దానయ్య నిర్మించిన ఈ చిత్రంలో పవన్ కల్యాణ్ ఒక గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి ఈ చిత్రంతో తెలుగులో అరంగేట్రం చేయగా, ప్రియాంక మోహన్, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలు పోషించారు.


# ‘ది రాజా సాబ్’ ట్రైలర్ డేట్ వచ్చేసింది!



రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ‘ది రాజా సాబ్’ చిత్రం నుంచి ఓ కీలకమైన అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా ట్రైలర్‌ను భారీ స్థాయిలో విడుదల చేసేందుకు నిర్మాతలు సిద్ధమయ్యారు. అక్టోబర్ 2న రాబోతున్న ఈ ట్రైలర్‌ను, అదే రోజు విడుదలవుతున్న ‘కాంతారా చాప్టర్ 1’ సినిమాతో పాటు థియేటర్లలో ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇప్పటికే ఈ ట్రైలర్ సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తయినట్లు సమాచారం. టీజర్‌లో రొమాంటిక్, కామెడీ అంశాలను చూపించిన దర్శకుడు మారుతి, ఈసారి అందుకు భిన్నంగా హారర్, యాక్షన్ సన్నివేశాలతో ట్రైలర్‌ను కట్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత పెరిగాయి.ఈ సినిమా విడుదల తేదీపై కొంతకాలంగా ఉన్న సందిగ్ధతకు ట్రైలర్‌తో తెరపడే అవకాశం కనిపిస్తోంది. మొదట డిసెంబర్ 5న విడుదల చేయాలని భావించినా, తాజా సమాచారం ప్రకారం సినిమాను 2025 జనవరి 9కి వాయిదా వేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటనను ట్రైలర్‌లోనే చిత్రబృందం వెల్లడించవచ్చని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి.మారుతి దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

# సోల్ ఆఫ్ జటాధర



నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందించే ఈ పాన్ -ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. అద్భుతమైన విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో తెరకెక్కుతున్న జటాధర నవంబర్ 7న గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. మేకర్స్ తాజాగా ఫస్ట్ ట్రాక్ ‘సోల్ ఆఫ్ జటాధార’ను విడుదల చేశారు. సాంప్రదాయ సంగీతం, ఆధ్యాత్మిక టచ్
నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందించే ఈ పాన్ -ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. అద్భుతమైన విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో తెరకెక్కుతున్న జటాధర నవంబర్ 7న గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. మేకర్స్ తాజాగా ఫస్ట్ ట్రాక్ ‘సోల్ ఆఫ్ జటాధార’ను విడుదల చేశారు